www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -257 సోమవారం 22 డిసెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## మాజీ మావోయిస్టు గాదె ఇన్నయ్య రిమాండ్

జనగామ జిల్లా జఫర్‌గఢ్‌లోని అనాథశ్రమంలో

విచారించి అరెస్ట్ చేసిన ఎన్ఐఏ బృందం

హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టులో హాజరు

చంచల్‌గూడ జైలుకు తరలింపు



జఫర్‌గడ్ **డిసెంబర్, 21,ప్రజావినికిడి,**
సామాజిక ఉద్యమకారుడు, మాజీ మావోయిస్టు గాదె ఇన్నయ్యను జనగామ జిల్లా జఫర్‌గఢ్‌లోని అనాథశ్రమంలో ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేసి హైదరాబాద్ నాంపల్లిలోని కోర్టులో హాజరుపరచగా.. 14 రోజులు రిమాండ్ విధించారు. అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలమిగతా 2లో...

# ఇక నుంచి మరో లెక్క



## కాంగ్రెస్ రెండేండ్ల పాలనలో అన్నింటా విఫలం

### చంద్రబాబు కుట్రతోనే పాలమూరు ప్రాజెక్టు డీపీఆర్ వెనక్కి

ప్రజా క్షేత్రంలో ఎండగడతాం

భూములు అమ్ముకునేందుకే ఫార్మాసిటీ రద్దు

ఇప్పటి దాకా ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క

రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



హైదరాబాద్, **డిసెంబర్, 21,ప్రజావినికిడి,**
"ఇప్పటివరకు ఓ లెక్క.. రేపటి నుంచి మరో లెక్క. నేనే వస్తున్నా.. తోలు తీస్తా. ప్రజలతో కలిసి కాంగ్రెస్ భరతం పడతా" అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతసేపూ రియల్ ఎస్టేట్ దందా తప్ప.. ప్రజా సంక్షేమం పట్టడంలేదన్నారు. అన్ని రంగాలను కుదేలు చేస్తున్న సర్వభ్రష్ట కాంగ్రెస్ సర్కారుపై పోరాటం చేస్తామని ప్రకటించారు. వారికి ఇన్నిరోజులు అవకాశం ఇచ్చామని, ప్రజలకేదో మంచి చేస్తారని ఇంతకాలం మౌనంగా ఉన్నానని, తప్పదు కాబట్టే బయటకు వచ్చానని తెలిపారు.మిగతా 2లో...

## రైలు టికెట్ల ధరల పెంపు!

కిలో మీటరుకు 1-2 పైసలు చొప్పున

ఈ నెల 26 నుంచే అమలు

215 కి.మీ.లోపు ప్రయాణానికి ఎలాంటి పెంపూ వర్తించదు




**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** రైలు ప్రయాణికుల చార్జీలు పెంచుతూ.. భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. రైలు స్థాయిని బట్టి కిలో మీటరుకు 1 నుంచి రెండు పైసల చొప్పున పెంచుతున్నట్టు తెలిపింది. ఈ పెంపు ఈ నెల 26 నుంచి అమల్లోకి రానుంది. తద్వారా రైల్వేకు రూ.600 కోట్ల మేరకు అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉందని వివరించింది. 215 కిలోమీటర్ల దూరాన్ని మించి ప్రయాణించే వారికే ఈపెంపు వర్తిస్తుందని రైల్వే శాఖ తెలిపిందిమిగతా 2లో...

## తెలంగాణలో త్వరలో సర్

బీహార్‌లో బీఎల్ఓలు ఆదర్శంగా నిలిచారు

దాన్ని ఓటర్ కార్డుతో లింక్ చేయలేం

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ వెల్లడి





## అజాత శత్రువు వాజపేయి

విలువలకు పట్టం కట్టిన గొప్ప నేత..

ఛత్తీస్‌గఢ్ సీఎం విషుదేవ్ సాయ్

రాజమహేంద్రవరం, కాకినాడల్లో వాజపేయి విగ్రహావిష్కరణ

**రాజమహేంద్రవరం/కాకినాడ, డిసెంబర్, 21,ప్రజావినికిడి,**
మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి అజాత శత్రువని ఛత్తీస్‌గఢ్ సీఎం విషు?దేవ్ సాయ్ అన్నారు. 'అటల్-మోదీ సుపరిపాలన యాత్ర'లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన వాజపేయి కాంస్య విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. వాజపేయి దేశానికి విశేషమైన సేవలందించారని కొనియాడారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని నయా రాయ్‌పూర్‌కు అటల్‌నగర్‌గా నామకరణం చేశామన్నారు.మిగతా 2లో...

# అసెంబ్లీకి రండి అన్నీ చర్చిద్దాం

811 టీఎంసీల నికర జలాల్లో 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది ఆయనే

కేసీఆర్, కేటీఆర్‌లు ఆర్థిక ఉగ్రవాదులు

హరీశ్‌రావు, కేటీఆర్ మధ్య గొడవలో కవిత బలి

బీఆర్ఎస్-బీజేపీ ఒకటేనని తేలుతోంది కేసీఆర్ కోరితే

జనవరి 2 నుంచే అసెంబ్లీ

పాత్రికేయులతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ **డిసెంబర్, 21,ప్రజావినికిడి,**
పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు కృష్ణా జలాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించేందు కు మాజీ సీఎం కే చంద్రశేఖరరావు (కేసీఆర్) అసెంబ్లీకి రావాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన కోరితే జనవరి 2వ తేదీ నుంచే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు.మిగతా 2లో...

# విధేయతకు పట్టం

## టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం

టీడీపీ పార్లమెంటరీ సారథులు ఖరారు

సామాజిక సమీకరణలతో పదవుల కూర్పు

8 మంది బీసీలు, నలుగురు ఎస్సీలకు చోటు

11 మంది ఓసీలు..

ఎస్టీ, మైనారిటీలకు చెరొకటి

ఐదుగురు మహిళలకు బాధ్యతలు

నలుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీకి చాన్సు

ఆరుగురు నామినేటెడ్ చైర్మన్లకు కూడా..

శ్రేణుల సూచనలతో ఐదుగురి మార్పు



అమరావతి, **డిసెంబర్, 21,ప్రజావినికిడి,**
తెలుగుదేశం అధినేత చంద్రబాబు పార్లమెంటరీ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఖరారు చేశారు. వారి జాబితాను పార్టీ నాయకత్వం ఆదివారం విడుదల చేసింది. ఇందులో విధేయతకు, సీనియారిటీకి ప్రాధాన్యమిచ్చారు. సామాజిక సమీకరణలతో పదవుల కూర్పు జరిగింది. మొత్తం 25 పార్లమెంటు స్థానాలకుగాను 14 స్థానాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను అధ్యక్షులుగా నియమించారు. మిగిలిన 11 స్థానాలను ఓసీలకు కేటాయించారు. పార్టీ నేతలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా సుదీర్ఘ కసరత్తు తర్వాత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను చంద్రబాబు నియమించారు. అధ్యక్షులుగా నియమితులైన వారిలో ఐదుగురు మహిళలు ఉన్నారు. పార్టీకి అంకితభావంతో మిగతా 2లో...

## వీబీ-జీ రామ్ జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

సంతకం చేసిన ద్రౌపది ముర్ము

ఇక ఎంజీఎన్ఆర్ఈజీఏ కనుమరుగు



న్యూఢిల్లీ **డిసెంబర్, 21,ప్రజావినికిడి,**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) పేరు మారుస్తూ కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన వీబీ-జీ రామ్ జీ బిల్లు2025కు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ) బిల్లుపై ఆదివారం ద్రౌపది ముర్ము సంతకం చేశారు. దాంతో..దాదాపు ఇరవై ఏండ్లుగా కరువు పనిగా కొనసాగుతున్న ఎంజీఎన్ఆర్ఈజీఏ కనుమరుగవ్వనుంది. గ్రామీణ పేదలకు జీవనాడిగా ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ చట్టాన్ని మార్చివేసింది.
మిగతా 2లో...

# రైలు టికెట్ల ధరల పెంపు!

(మొదటి పేజి తరువాయి)

ఆర్డినరీ రైళ్లలో 215 కిలో మీటర్లు దాటి ప్రయాణించే వారికి.. కిలోమీటరుకు 1 పైసా చొప్పున, మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో నాన్ ఏసీ, ఏసీ తరగతుల్లో ప్రయాణించేవారికి కిలో మీటరుకు 2 పైసల చొప్పున టికెట్ ధరలు పెరగనున్నాయి. నాన్‌ఏసీ రైళ్లలో 500 కి.మీ. దూరం ప్రయాణించేవారు.. రూ.10 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇక, సబర్బన్, నెలవారీ సీజన్ టికెట్‌లు తీసుకునే వారికి ఈ పెంపు వర్తించదు. కాగా.. ఈ ఏడాదిలో టికెట్ ధరలు పెంచడం ఇది రెండోసారి. ఈ ఏడాది జూలైలో పెంచిన టికెట్ ధరలతో శాఖకు రూ.700 కోట్లకుపైగా అదనపు ఆదాయం చేకూరింది. కాగా, క్రిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా 8 జోన్లలో 244 అదనపు రైళ్లను నడపనున్నట్టు రైల్వే శాఖ తెలిపింది. ప్రయాణికుల అవసరాలు, రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. అవసరాన్ని బట్టి మరిన్ని రైళ్లను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్టు వివరించింది. 2014-25 మధ్య కాలంలో 2 లక్షల వ్యాగన్లను సమకూర్చుకున్నట్టు శాఖ వివరించింది. అదేవిధంగా 10 వేలకుపైగా లోకోమోటివ్‌లను పెంచినట్టు తెలిపింది.

డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్(డీఎఫ్‌సీ) ఏర్పాటుకు కేంద్రం ఆగమేఘాలపై చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో పార్లమెంటరీ స్థాయీ సంఘం ఈవ్యవహారంపై ఆక్షేపణ వ్యక్తం చేసింది. తగిన సిబ్బంది లేకుండా.. డీఎఫ్‌సీ ప్రయోగం ఎందుకని ప్రశ్నించింది. నిపుణులైన సిబ్బంది డీఎఫ్‌సీకి అవసరమని పేర్కొంది. కానీ, ప్రస్తుతం సిబ్బంది లేరని.. ఇది ప్రధాన సవాలుగా మారుతుందని అభిప్రాయపడింది. డీఎఫ్‌సీ కింద హైకెపాసిటీ ట్రాక్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. తద్వారా మరింత సమర్థవంతంగా, వేగంగా రైళ్లను నడపాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. అయితే.. లక్ష్యం బాగున్నా సిబ్బంది లేకపోవడాన్ని పార్లమెంటరీ స్థాయీ సంఘం తప్పుబట్టింది. ఈ విషయాన్ని రైల్వే శాఖ కూడా అంగీకరించడం గమనార్హం. లోకో పైలట్లు 1,42,814 మంది ఉండాల్సి ఉండగా.. ప్రస్తుతం 1,07,928 మంది మాత్రమే ఉన్నారు. గూడ్స్ ట్రైన్ మేనేజర్లు 22,082 మంది ఉండాల్సి ఉండగా.. ప్రస్తుతం 12,345 మంది మాత్రమే ఉన్నారు. అదేవిధంగా స్టేషన్ మాస్టర్లు 2,06,495 మంది ఉండాల్సి ఉండగా.. 1,59,219 మంది మాత్రమే ఉన్నారు. ఈ సమస్యను సత్వరమే పరిష్కరించాలని స్థాయీ సంఘం స్పష్టం చేసింది.

## వీబీ-జీ రామ్ జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

(మొదటి పేజి తరువాయి)

దాంతో..దాదాపు ఇరవై ఏండ్లుగా కరువు పనిగా కొనసాగుతున్న ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ కనుమరుగవ్వనుంది. గ్రామీణ పేదలకు జీవనాడిగా ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ చట్టాన్ని మార్చివేసింది.

గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 100 రోజులు ఉపాధి కల్పిస్తూ వామపక్షాల మద్దతుతో నాటి యూపీఏ ప్రభుత్వం 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే.. మోడీ ప్రభుత్వం ఈ చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించాలనే ఉద్దేశంతో పాటు, గ్రామీణ ఉపాధి రంగాన్ని కుదిస్తూ, రాష్ట్రాలపై భారాలు మోపుతూ కొత్త చట్టం తెచ్చింది. పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాల సూచనలను, అభిప్రాయాలను ఖాతరు చేయకుండా మోడీ సర్కారు ఏకపక్షంగా బిల్లును ఆమోదించుకుంది. ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. ఆదివారం ఆ బిల్లుపై రాష్ట్రపతి సంతకం చేశారు. ఈ కొత్త చట్టంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాల్లోనూ కీలక మార్పులు చేశారు. ఇంతకుముందు హిమాలయ పర్వత ప్రాంత రాష్ట్రాల్లో ఈ వాటా 90:10గా ఇతర రాష్ట్రాల్లో 75:25గా ఉండేది. ఇక నుంచి కేంద్ర, రాష్ట్రాలు ఖర్చులను 60:40 శాతంలో భరించనున్నాయి.

# విధేయతకు పట్టం

(మొదటి పేజి తరువాయి)

పనిచేసేవారికి, సీనియర్లకు ఈసారి పదవుల్లో పెద్దపీట వేశారు. ప్రస్తుత జాబితా ప్రకారం 11మంది ఓసీలకు 8 మంది బీసీలకు, నలుగురు ఎస్సీలకు, ఒక ఎస్టీకి, ఒక మైనార్టీకి అవకాశం కల్పించారు. ఓసీల్లో కాపులు, రెడ్లు, కమ్మవర్గానికి మూడేసి చొప్పున, క్షత్రియులు, బలిజలకు చెరొకటి దక్కింది. కొద్దిరోజుల క్రితం ఖరారైన వారిలో కొందరిపై పార్టీ శ్రేణులు అసంతృప్తి వ్యక్తంచేయడం.. మరికొందరు అధ్యక్ష బాధ్యతలను తీసుకునేందుకు సుముఖత చూపకపోవడం, సామాజిక సమీకరణలు కారణాలుగా ఐదుగురిని మార్చి తుది జాబితాను ఖరారు చేశారు. పార్లమెంటరీ పార్టీ అధ్యక్ష పదవుల్లో సీనియర్లతోపాటు పదవులతో సంబంధం లేకుండా తొలి నుంచీ పార్టీనే నమ్ముకుని పనిచేస్తున్న వారికీ అవకాశమిచ్చారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో గట్టిగా పోరాడిన వారికీ ప్రాధాన్యమిచ్చారు. కీలక పార్లమెంటు నియోజకవర్గాల బాధ్యతలను సీనియర్లకు అప్పగించారు. గోదావరి జిల్లాల్లో సామాజిక సమీకరణల ఆధారంగా పదవులు కేటాయించారు. పార్లమెంటరీ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న వారిలో నలుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ, ఆరుగురు నామినేటెడ్ చైర్మన్లు ఉన్నారు.

### మార్పుచేర్పులు ఇలా..

అనకాపల్లికి తొలి జాబితాలో పరిశీలనలో ఉన్న బాలాజీపై స్థానికంగా పెద్ద సానుకూలత రాకపోవడంతో ఆయన స్థానంలో ప్రస్తుతం అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షుడిగా ఉన్న బత్తుల తాతయ్యబాబునే కొనసాగించాలని నిర?యించారు. కర్నూలుకు పరిశీలనలో ఉన్న వహీద్ హుస్సేన్ విషయంలోనూ అదే పరిస్థితి రావడంతో ఆయన స్థానంలో గుడిశె క ృష?మ్మకు అవకాశం కల్పించారు. కర్నూలులో వహీద్‌ను మార్చడంతో నరసరావుపేటలో కొమ్మాలపాటి శ్రీధర్ స్థానంలో షేక్ జానే సైదాకు అవకాశం ఇచ్చారు. అనంతపురంలో కాల్వ శ్రీనివాసులు విముఖత చూపడంతో పూల నాగరాజును నియమించారు. నంద్యాలలో ధర్మవరం సుబ్బారెడ్డి విషయంలో స్థానిక ఎమ్మెల్యేలు, నాయకుల నుంచి సానుకూలత లేకపోవడంతో గౌరు చరితారెడ్డిని నియమించారు.

## అజాత శత్రువు వాజపేయి

(మొదటి పేజి తరువాయి)

కాగా, దేశానికి దిశానిర్దేశం చేసిన నేత వాజపేయి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. కాకినాడ రామారావుపేట మూడులైట్ల కూడలిలోని మున్సిపల్ వాటర్ వర్క్స్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వాజపేయి విగ్రహాన్ని ఆదివారం ఆయన మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ విలువలకు పట్టంకట్టిన నాయకుడు వాజపేయి అన్నారు. నిష్కళంక చరిత్ర కలిగిన ఆయన పాలనను గుర్తు చేసేలా మోదీ మరింత సమర్థంగా పాలిస్తూ దేశాన్ని ప్రపంచంలో అగ్రభాగాన ఉంచుతున్నారని పేర్కొన్నారు.

## మాజీ మావోయిస్టు గాదే ఇన్నయ్య రిమాండ్

(మొదటి పేజి తరువాయి)

కేంద్రంలో గాదె ఇన్నయ్య నిర్వహిస్తున్న అనాథాశ్రమానికి వచ్చిన ఎన్‌ఐఏ అధికారులు.. ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు.ఇటీవల మరణించిన మావోయిస్టు నేత కాతా రామచంద్రారెడ్డి అంత్యక్రియల్లో ఇన్నయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మావోయిస్టులకు అనుకూలంగా మాట్లాడినందుకు అరెస్టు చేసినట్టు దర్యాప్తు సంస్థ అందించిన నోటీసులో పేర్కొన్నారు. గాదే ఇన్నయ్య చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతూ, మావోయిస్టు విప్లవాన్ని కొనసాగించేలా ఉపన్యాసమిస్తూ, సంస్మరణ సభలో అక్కడి సమూహాన్ని ప్రేరేపించారని.. అందుకే అరెస్ట్ చేసినట్టు ఎన్‌ఐఏ అధికారులు తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలో ఎన్‌ఐఏ పోలీసులు గాదె ఇన్నయ్యపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను కేంద్ర ప్రభుత్వం భౌతికంగా నిర్మూలిస్తున్నదనీ, మావోయిస్టులు చర్చలకు సిద్ధపడినప్పటికీ కేంద్ర ప్రభుత్వం సానుకూలత చూపట్లేదని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌ను వ్యతిరేకిస్తున్న మేధావులు, ప్రజాస్వామిక వాదులపైనా కక్షపూరిత వేధింపులకు పాల్పడటం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇన్నయ్యపై పెట్టిన కేసులను ఉపసంహరించుకుని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇక నుంచి మరో లెక్క

(మొదటి పేజి తరువాయి)

ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ నేతల సంయుక్త సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రానికి వచ్చే నీళ్లను కూడా కాపాడలేని దద్దమ్మ ప్రభుత్వమన్నారు. కేవలం 40 టీఎంసీలు చాలునంటూ కేంద్రానికి ఎలా లేఖ రాస్తారని ప్రశ్నించారు. తెలంగాణకు బచావత్ ట్రిబ్యునల్ 90 టీఎంసీల నీటి కేటాయింపులు చేసిందని తెలిపారు. అదనంగా వచ్చేవాటితో కలిపి 165 టీఎంసీల వరకు తీసుకెళ్లవచ్చని, దాంతో పాలమూరులో ఆరున్నర లక్షల ఎకరాలతోపాటు మరో కొంత కలిపి మొత్తం 13 లక్షల ఎకరాలకు నీరు వస్తుందని భావించామని చెప్పారు. తద్వారా పాలమూరు జిల్లాకు ఉపశమనం లభిస్తుందని అనుకున్నామన్నారు. కానీ, కేంద్రం కొత్తగా తాఖీదు ఇచ్చిందని, అందుకు కాంగ్రెస్ ఎందుకు తల ఊపుతోందని మండిపడ్డారు. 45 టీఎంసీలు ఇవ్వమని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ ఎలా లేఖ రాస్తారని ప్రశ్నించారు. సర్కారుకు సంబంధించి ప్రతి విషయంలోనూ చెక్ చేస్తామన్నారు. అనేక అంశాలపై పోరాడుతున్నామని, భూ దందాలపై కొట్లాడుతున్నామని తెలిపారు.

గోదావరి జలాల దోపిడీ జరుగుతుంటే.. ఎవరి ప్రయోజనాల కోసం చప్పుడు చేయకుండా ఉన్నారని కేసీఆర్ ప్రశ్నించారు. ఇక నుంచి తానే స్వయంగా రంగంలోకి దిగుతానన్నారు. రెండు మూడు రోజుల్లో పెద్ద ఎత్తున సమావేశాలు నిర్వహిస్తామని, ప్రతి ఊరిలో దప్పు కొడతామని, జలదోపిడీపై ఎండగడతామని ప్రకటించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఎవరితోనైనా కొట్లాడతామన్నారు. రాష్ట్ర హక్కులను రక్షించుకోవాలని, ఈ విషయంలో తాను మౌనంగా ఉండేదిలేదన్నారు. పాలమూరుపై కేంద్రం తీరును నిలదీస్తామన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో, 20ఏళ్ల టీడీపీ పాలనలో పాలమూరు జిల్లాను కోలుకోలేని దెబ్బకొట్టారని ఆరోపించారు. భీమా ప్రాజెక్టు, తుంగభద్ర ఎడమకాల్వ ద్వారా 174 టీఎంసీల నీరు పాలమూరు జిల్లాకు రావాల్సి ఉందన్నారు. నిజానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటే.. తెలంగాణకు పెనుశాపంగా మారిందని, అందులో ఉమ్మ డి పాలమూరు జిల్లా చాలా నిరాదరణకు గురైందని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో నీళ్లు అడగలేదని, అయి నా.. జూరాలను అక్కడే కట్టాలని 70 టీఎంసీల నీటి ని ట్రిబ్యునల్ స్వయంగా కేటాయించిందని పేర్కొన్నారు. ఇదంతా 1974-76 మధ్య జరిగిందని, అప్పటి సీఎం అంజయ్య పునాదిరాయి వేస్తే.. పట్టించుకున్నవారే లేరని అన్నారు.

"బ్యారేజీ కట్టారు కానీ, కాల్వలు లేవు.. నీళ్లు పారవు. 2001లో గులాబీ జెండా ఎగిరే వరకు ఇదే పరిస్థితి ఉండేది. పాలమూరు జిల్లాను అప్పటి సీఎం చంద్రబాబు దత్తత తీసుకుని ఇష్టం వచ్చినట్లు పునాదిరాళ్లు వేసుకుంటూ పోయారే తప్ప.. నిర్మాణాలు చేసిందే లేదు. కర్ణాటక రాష్ట్రానికి రూ.13 కోట్ల పరిహారం ఇవ్వకపోవడంతో అప్పట్లో బాబును ప్రశ్నించాను. తీవ్రమైన విమర్శ లు చేస్తే.. కర్ణాటకకు పరిహారం చెల్లించి, జూరాల కట్టించాడు. అయితే 80 వేల ఎకరాలకు పారాల్సిన జూరాల 20 వేల ఎకరాలకు పడిపోయింది. తెలంగాణ వచ్చా క.. పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చాం. నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తిని లైన్‌లోకి తెచ్చి 6.50 లక్షల ఎకరాల ఆయకట్టును అందుబాటులోకి తెచ్చాం. మిషన్ కాకతీయలో ప్రాధాన్యమిచ్చి మైనర్ ఇరిగేషన్ సామర్థ్యాలు పెంచాం. వాగులపై చెక్ డ్యామ్‌లు కట్టాం. వీటి ద్వారా మరో 1.50 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చింది. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తూనే.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని తెరమీద కు తెచ్చాం. అన్ని అనుమతులు సాధించి ప్రక్రియ మొదలు పెట్టేలోపు ప్రభుత్వం మారింది" అని కేసీఆర్ అన్నారు.

రెండేళ్లుగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు తట్టెడు మట్టి తీయడం లేదని, పైసా పనిచేయడం లేదని కేసీఆర్ విమర్శించారు. దీని వెనుక ఎవరి ఒత్తిడి దాగి ఉందని ప్రశ్నించారు. చంద్రబాబు కుట్ర కారణంగానే పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్రం వెనక్కు పంపిందని ఆరోపించారు. బీజేపీ మొదటి నుంచీ తెలంగాణకు శని అయిందని, కేంద్ర ప్రభుత్వానికి ఎంపీలు అవసరం కాబట్టి చంద్రబాబు మాటలు విని డీపీఆర్‌ను వాపస్ పంపింద న్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు లొల్లి చేయడంలేదని ప్రశ్నించారు. "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ప్రజల మధ్య ఎండగడతాం. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో గ్రామగ్రామాన పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతాం. పోస్టర్ తయారు చేస్తున్నాం. రెండు మూడు రోజుల్లో విడుదల చేస్తాం. భారీ బహిరంగ సభలు నిర్వహించి, నేనే స్వయంగా హాజరవుతా" అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్ట ప్రభుత్వమని విమర్శించారు. తమ హయాంలో మంచి పద్ధతిలో ప్రభుత్వాన్ని నడిపించామని, ప్రస్తుతం రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని, పట్టపగలే హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. నేరాల తీవ్రత 20 శాతం పెరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ 420 హామీలిచ్చిందని, అలవికాని హామీలిచ్చి..ప్రజలను రెచ్చగొట్టి మోసం చేశారని ఆయన ఆరోపించారు.

ఐడీపీఎల్‌ను నెహ్రూ హయాంలో పెట్టారని, దాని పుణ్యాన కొందరు సొంతంగా ఫార్మా పెట్టి విస్తరించారని కేసీఆర్ తెలిపారు. ఆ తర్వాత విస్తరించి హైదరాబాద్ ఫార్మా హబ్‌గా మారిందన్నారు. అయితే వాటి నుంచి వచ్చే రసాయనాలు, వ్యర్థాలతో అంతా కలుషితం చేస్తాయని ముచ్చర్లలో ఫార్మాసిటీ, యూనివర్సిటీ ఏర్పాటుకు సంకల్పించామని చెప్పారు. అందుకోసం 20 వేల ఎకరాల అవసరం కాగా.. 14 వేల ఎకరాలను సేకరించామ ని, కేంద్రం పర్యావరణ అనుమతులు సైతం మంజూరు చేసిందని అన్నారు. కానీ, ఇప్పుడు దాన్ని అమ్మేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీ ఎవరికి కావాలి? వైబ్రెంట్ సిటీ నువ్వు చేసేదేంటి? అంటూ సీఎం రేవంత్‌రెడ్డినుద్దేశించి వ్యాఖ్యానించారు. అందరూ తలో చేయి వేస్తేనే హైదరాబాద్ ఇంత పెద్దసిటీ అయిందన్నారు. ఫార్మాసిటీ కోసం తీసుకున్న భూములను దాని ఏర్పాటు కోసమే వాడతామనే కండిషన్ ఉందని, హైకోర్టుకు కూడా ప్రభుత్వం అదే చెప్పిందని తెలిపారు. కానీ, అక్కడ అంబానీ కోసం 3వేల ఎకరాలు ఇస్తామంటున్నారని, ఇదెక్కడి దందా? అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రాన్ని ఏం చేయదలుచుకున్నారని నిలదీశారు. కాంగ్రెస్ పాలసీలన్నీ గందరగోళంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు బిజినెస్ మీట్లు పెట్టడం, ఎంవోయూ చేసుకోవడం సహజమని, కానీ.. హైప్ క్రియేట్ చేశారని తప్పుబట్టారు.

రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపించడం చేతగాక, తనను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని, వాళ్ల నోటికి మొక్కాలని కేసీఆర్ అన్నారు. "కేసీఆర్ చచ్చిపోతే బాగుండునని తిడుతున్నారు. స్కూలు పిల్లల వద్దకు వెళ్లినా, యూనివర్సిటీకి వెళ్లినా, ఎక్కడ మీటింగ్ పెట్టినా.. నన్ను తిట్టడానికే ప్రాధాన్యమిస్తున్నారు. దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారు" అని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తాను రంగంలోకి దిగానని, రేపటి నుంచి ప్రజాక్షేత్రంలో అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ గంగలో కలిసిపోయిందని, రాష్ట్రంలో భూముల ధరలు పడిపోయాయన్నారు. గతంలో డాంబర్ రోడ్డుకు ఆనుకొని రాష్ట్రంలో ఏ మూలన ఉన్నా ఎకరం రూ.50 లక్షలు పలికిందని, నాలుగెకరాలున్న రైతులు కోటీశ్వరులమని సంతోషపడ్డారని పేర్కొన్నారు. కానీ, ఇప్పుడు భూముల ధరలు పాతాళానికి పడిపోయాయని, ఒక్క ఎకరం కూడా అమ్ముడుపోయే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పాలకులు ప్రజలను వం చించి అందరినీ ఏడిపిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే ఇబ్బంది పడాల్సి వస్తోందంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. రూ.2.90 లక్షల కోట్లు మాత్రమే గత ప్రభుత్వం అప్పులు చేసినట్లు కాగ్ చెప్పింది కదా? అని గుర్తు చేశారు. ఏది ఏమైనా పాలమూరు- రంగారెడ్డి విషయంలో రాజీ పడబోమని, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వాన్ని నిద్రపోనీయమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసమని అన్నారు.

# అసెంబ్లీకి రండి అన్నీ చర్చిద్దాం

(మొదటి పేజి తరువాయి)

కేసీఆర్ స్థాయికి, ఆయన వయస్సుకు అగౌరవం కలుగకుండా చూస్తామని హామీనిచ్చారు. ప్రధాన ప్రతిపక్షనేతగా వివిధ అంశాలపై చట్టసభల్లో మాట్లాడాలి తప్ప రోడ్లమీద కాదంటూ చురకలంటించారు. పదేండ్ల పాటు రాష్ట్రంపై కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ ఆర్థిక ఉగ్రవాదానికి పాల్పడ్డారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆదివారం రాత్రి జరిగిన ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా కౌంటర్ ఇచ్చారు.

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికల ఫలితాల తర్వాత కేసీఆర్‌లో పరివర్తన వస్తుందని ఆశించామన్నారు. కానీ, అబద్ధాలే పెట్టుబడిగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వివిధ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన కాంగ్రెస్ పార్టీ కలుగులోంచి ఎలుకను లాగినట్టు ఫామ్‌హౌస్ నుంచి కేసీఆర్‌ను బయటకు లాక్కొచ్చిందని వ్యంగ్యంగా అన్నారు. ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే కేసీఆర్ హయాంలోనే తెలంగాణలో జలదోపిడీ ఎక్కువగా జరిగిందంటూ లెక్కలు వివరించారు. కృష్ణానది పరివాహక ప్రాంతాలైన నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు కేసీఆర్ మరణశాసనం రాశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర నీటి హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు బాండ్ పేపర్‌పై రాసిచ్చిందే కేసీఆర్ అనీ, ఈ విషయాన్ని అసెంబ్లీ సాక్షిగా ప్రకటిస్తామనే భయంతోనే ఆయన అసెంబ్లీకి రావట్లేదని చెప్పారు.

ఆయన తన హయాంలో కాంట్రాక్టులు, కమీషన్ల కోసం కక్కుర్తి పడ్డారే తప్ప, పాలమూరు-రంగారెడ్డిపై ఎన్నడూ దృష్టి పెట్టలేదని వివరించారు. కేసీఆర్ తన పదేండ్ల పాలనలో మక్తల్, నారాయణపేట, డిండి, ఎస్ఎల్‌బీసీ, రాజీవ్‌సాగర్, సీతారామ ప్రాజెక్టులను ఎందుకు పూర్తిచేయలేదని ప్రశ్నించారు. పదేండ్లలో రూ.2 లక్షల కోట్లను నీటిపారుదలపై ఖర్చుచేశారనీ, ఆ డబ్బులన్నీ ఎటు పోయాయని నిలదీశారు. కేసీఆర్ పాలనలో జరిగిన ఆర్థిక అరాచకత్వాన్ని సరిచేసుకుంటూ రాష్ట్రాన్ని క్రమంగా గాడిలో పెడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వం ఇప్పటి వరకూ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై రూ.6,800 కోట్లు ఖర్చుచేసిందని ప్రకటించారు. బీఆర్ఎస్ హయాంలో సమర్పించిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్ సరిగా లేదనే కారణంతోనే కేంద్రం దాన్ని తిప్పి పంపిందని గుర్తుచేశారు. కృష్ణా బేసిన్‌లో తెలంగాణ వాటా కచ్చితంగా ఇవ్వాల్సిందేనంటూ తాము కొట్లాడుతున్నామన్నారు.

కానీ కేసీఆర్ తన హయాంలో తెలంగాణకు 34 శాతం నీటి వాటా కావాలని సంతకం పెట్టి, మిగతా 64 శాతం ఆంధ్రకు కేటాయించారని విమర్శించారు. ఈ నిజాల్ని నిగ్గుతేల్చేందుకే కేసీఆర్ అసెంబ్లీకి రావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్ నీళ్లను తరలించుకుపోతున్నారంటూ కేసీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారనీ, అసలు ఆ అవకాశం ఇచ్చిందే ఆయనని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో వివాదాలపై బీఆర్ఎస్ ఏనాడూ స్పందించలేదని గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి న్యాయనిపుణులతో చర్చించి సుప్రీం కోర్టులో, అపెక్స్ కౌన్సిల్‌లో ట్రిబ్యునల్‌లో ఉన్న వివాదాల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. వరి దిగుబడి విషయంలో కేసీఆర్ చెప్పేవన్నీ అబద్ధాలేనని కొట్టిపారేశారు. కాళేశ్వరం కూలిపోయినా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2025 ఖరీఫ్‌లో 61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని గుర్తుచేశారు.

# తెలంగాణలో త్వరలో సర్

## కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ వెల్లడి

హైదరాబాద్ **డిసెంబర్, 21,ప్రజావినికిడి,**

త్వరలో తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను నిర్వహిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ తెలిపారు. దీనికి బూత్‌స్థాయి అధికారులు (బీఎల్‌ఓ) సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఏటా ఓటర్ల జాబితాల సవరణ ఉంటుందనీ, కొత్తగా వచ్చే ఓటర్లు, మరణించిన, బదిలీ అయినవారి వివరాలతో మారుతూనే ఉంటాయన్నారు. 'సర్' నిరంతర ప్రక్రియ అని స్పష్టంచేశారు. ఇప్పటికి 13 రాష్ట్రాల్లో ఆ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో అమలయ్యే 'సర్'కు అందరూ సహకరించాలని కోరారు. భారత ఎన్నికల వ్యవస్థలో బీఎల్‌వోలదే కీలకపాత్ర అని చెప్పారు. ఓటర్ కార్డులకు ఆధార్‌ను లింక్ చేయాలనే వాదనను ఆయన తోసిపుచ్చారు. ఆధార్ కార్డు కేవలం గుర్తిపు కార్డు మాత్రమేననీ, పౌరసత్వ గుర్తింపునకు రుజువు కాదని తేల్చిచెప్పారు. దాన్ని ఓటర్ గుర్తింపు కార్డుకు లింక్ చేయడం కుదరదని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో బూత్ లెవల్ ఆఫీసర్స్ (బీఎల్‌వో)తో ఆయన ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.

దీనికి రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జ్ఞానేష్‌కుమార్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా శుద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. ఇటీవల బీహార్ లో విజయవంతంగా పూర్తయిన ఎస్‌ఐఆర్ ప్రక్రియను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. భారత ఎన్నికల వ్యవస్థ, రాజ్యాంగ పరిరక్షణకు బీఎల్‌వోలే వెన్నెముక అని చెప్పారు. వారి నిబద్ధత, క ృషిపైనే ఓటర్ల జాబితా శుద్ధి విజయం ఆధారపడి ఉంటుందని తెలిపారు. ప్రపంచం మొత్తం భారతదేశ ఎన్నికల నిర్వహణను ఆసక్తిగా గమనిస్తున్నదని తెలిపారు. బీహార్‌లో భారీ ఎస్‌ఐఆర్ ప్రక్రియ ఎలాంటి లోపాలు లేకుండా పూర్తయిందని ఓ ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 7.5 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని గుర్తు చేశారు. ఈ మొత్తం ప్రక్రియలో ఒక్క ఫిర్యాదు కూడా నమోదు కాలేదనీ, రీపోలింగ్, రీకౌంటింగ్ అవసరం రాకపోవడం విశేషమని అన్నారు.

ఈ విజయానికి కారణమైన బీహార్ బీఎల్‌వోలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. తెలంగాణ విస్తీర?ం కెనడా కంటే పెద్దదని పేర్కొన్నారు. సమగ్ర ఓటర్ల జాబితా శుద్ధి పూర్తయిన తర్వాత రాష్ట్రంలో ఎన్నికల పరిపాలన ఒక కొత్త యుగంలోకి అడుగుపెడుతోందన్నారు. పలువురు బీఎల్‌వోలు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కీలక గణాంకాలను వివరించారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య, జిల్లాలు, ఎమ్మెల్యే నియోజకవర్గాలు, ఎంపీ నియోజకవర్గాలు తదితర వివరాలను వివరించారు. సమావేశంలో అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వరరెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర?న్, సీనియర్ డిప్యూటీ సీఈసీ పవన్‌కుమార్ శర్మ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ విల్లో ఓక్స్ మాంటిస్సోరి గ్లోబల్ స్కూల్ లో

# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





**ప్రజావినికిడి,(బోడుప్పల్):**మేడ్చల్ జిల్లా బోడుప్పల్ లో విల్లో ఓక్స్ మాంటెస్సోరి గ్లోబల్ స్కూల్ మొదటి వార్షికోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మేడిపల్లి సీఐ ఆర్. గోవింద్ రెడ్డి,నిర్మల్ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. మనోజ్ కుమార్, డా.శశిధర్ కుమార్, రంజిత్ కుమార్ లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,విద్యార్థి దశలో పిల్లలకు చదువుతో పాటు మానవ సంబంధాలు, సమాజంలో జరుగుతున్న విషయాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.అనునిత్యం మొబైల్ ఫోన్ల



వాడకం వల్ల పిల్లల సహజ తెలివితేటలు కోల్పోతున్నారనీ, తల్లిదండ్రులు తమ పిల్లలను అనునిత్యం పర్యవేక్షించాలని అన్నారు.పిల్లలకు చదువుతో పాటు సాంస్కృతిక అంశాలు, క్రీడలు,ఆత్మరక్షణ కు సంబంధించిన విషయాలను నేర్పించడం పట్ల విల్లో ఓక్స్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.అనంతరం స్కూల్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక , ఆత్మరక్షణ ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి..పలు విభాగాలలో ఉత్తమ ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో విల్లో ఓక్స్ స్కూల్ డైరెక్టర్ ఏవి.ప్రవళిక,ఏవి. నవీన్ కుమార్, ప్రిన్సిపాల్ మౌనిక శర్మ తదితరులు పాల్గొన్నారు.

## భారత ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ని స్వాగతం పలికిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని చేగూర్ గ్రామంలో ఉన్నటువంటి కన్హ శాంతి వనంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా కాన్హ శాంతివనంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన భారత ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ గారిని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ స్వాగతం పలికారు.ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా వందలాది మంది ధ్యాన సాధకులు నేడు హార్టుఫుల్ నెస్ ప్రధాన కార్యాలయం అయిన కన్హా శాంతి వనంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ మహత్తరమైన ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, తెలంగాణ ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు,హార్టుఫుల్నెస్ మార్గదర్శి శ్రీరామ చంద్ర మిషన్ అధ్యక్షులు దాజీ తదితరులు హాజరయ్యారు.

## కమ్మ సేవా సమితి షాద్ నగర్ డివిజన్ కమిటీ 2026 నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ..

### 2026 లో మనం నూతన వరవడితో ముందుకు వెల్లబోతున్నాం..!అరేకపూడి గాంధీ..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ రాసోయి హోటల్ లో కమ్మ సేవా సమితి 2026 నూతన సంవత్సర క్యాలండర్ ను కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,సివిఆర్ న్యూస్ అధినేత చలసాని వెంకటేశ్వర రావు,పీఏసీ ఛైర్మన్, రాష్ట్ర అధ్యక్షులు అరెకపూడి గాంధీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గాంధీ మాట్లాడుతూ,షాద్ నగర్ కమ్మ సేవా సమితి ఏర్పాటు అయిన దగ్గర నుండి గత పది సంవత్సరాలుగా వనభోజనాలకు,ఈ క్యాలండర్ ఆవిష్కరణకు రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వచ్చే కొత్త సంవత్సరం 2026 లో ఒక కొత్త వరవడితో ముందుకు వెళ్ల బోతునట్లు ప్రకటించారు.గత ప్రభుత్వంలో ఇచ్చిన 5 ఎకరాల భూమి కి సంబంధించిన న్యాయ పరమైన సమస్యలు చేయించుకొని,అక్కడ దాతల సహకారంతో ఒక బ్రహ్మాండమైన నిర్మాణాలు చేపట్టి, వచ్చే ఆదాయంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్రాదులకు, మన బంధువులకు ఉపయోగయాడే కార్యక్రమాలతో ముందుకువెళ్దాం అన్నారు.మనం ఎంత చేసినా ఏడ్చే వాళ్ళు ఏడుస్తూనే ఉంటారని, వాళ్ళ కర్మకు వాళ్ళను వదిలేయాలని,వాళ్ళ రాత అంతే అన్నారు. మన కుటుంబ సభ్యులకు ఎలాంటి సమస్య,ఇబ్బంది వచ్చినా ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చలసాని వెంకటేశ్వర రావు, అధ్యక్షులు అరెకపూడి గాంధీ,కోశాధికారి నాగభూషణం, హైదరనగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు,షాద్ నగర్ కమ్మ సేవా సమితి అధ్యక్షులు పాతూరి వెంకటరావు, కార్యదర్శి పినపా ప్రభాకర్,కోశాధికారి వట్టికొండ ఏరయ్య, సలహాదారులు గుదే వసంతరావు, బదారుపల్లి నాగేశ్వరరావు, మక్కపాటి మల్లేశ్వరరావు, కొర్రపాటి శ్రీనివాస రావు,మండవ మురళీధర రావు, నాయకులు రామసుబ్బారావు, హరికృష్ణ,పీఠం అనిల్, కట్టాహరి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల నిరసనలు అర్థరహితం

### -బిజెపి నాయకురాలు రాజేశ్వరి..



**ప్రజావినికిడి, (మెట్టుగూడ):**ఉపాధి హామీ పథకం పేరు మార్చినందున బిజెపి ప్రభుత్వం గాంధీని మరోసారి హత్య చేశారని గాంధీ కుటుంబాన్ని అవమానించేందుకు రాజకీయంగా సోనియాగాంధీని ఎదుర్కొనే దమ్ము ధైర్యం మోడీకి లేనందున బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని కాంగ్రెస్ నాయకులు నిరసన చేయడం సిగ్గుచేటని బిజెపి ఓబీసీ మోర్చా రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు అసత్యాలు ప్రచారం చేయడం వెన్నతో పెట్టిన విద్య అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరిట ఓటర్ల జాబితా సవరణ చేసే విషయంలో కూడా అసత్య ప్రచారం చేస్తుంటే ప్రజలు ఎవరు నమ్మడం లేదని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ పథకం విషయంలో కేంద్రం రాష్ట్రాలపై ఎలాంటి బారం నెట్టడం లేదని పాత విధానాన్నే కఠినంగా అమలు చేస్తూ ప్రజల డబ్బుకు జవాబుతారితనం అదేవిధంగా పథకంలో జరుగుతున్న అవినీతి నిర్మూలనకు మార్పులు తీసుకువస్తే కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోవడం లేదని అన్నారు.ఉపాధి కూలీల పని దినాలను 100 రోజుల నుండి 125 దినాలకు పెంచడమే కాకుండా కూలీల వేతనాన్ని కూడా పెంచిందని అన్నారు.ఉపాధి హామీ కూలీల జీతాలు నూరు శాతం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని ఈ పథకంలో రాష్ట్రాల వాటా మెటీరియల్ ఖర్చులు 25% పరిపాలన ఖర్చులు 25% పథకం ప్రారంభం నుండే ఉన్నాయని ఇది కొత్త విధానం కాదన్నారు.గతంలో నకిలీ జాబ్ కార్డులు లక్షల సంఖ్యలో ఉన్నాయని పనికి హాజరు కాకుండా హాజరు వేసి పనికి గైర్హాజరైన వారి పేరిట హాజరైనట్లు రికార్డు చేయడం,కూలీల డబ్బుల విషయంలో కమిషన్ తీసుకొని పేదలకు పూర్తి వేతనం అందకుండా చేయడం జరిగాయని వాటికి అడ్డుకట్ట వేయడానికి ఈ పథకంలో సంస్కరణ తీసుకు వచ్చిందని అన్నారు. నూరు శాతం డిజిటలైజేషన్,ఆధార్ సీడింగ్,జియో టాగింగ్, ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ డిబిటి నిధుల వినియోగంపై కఠిన పర్యవేక్షణ,పనుల ఎంపికలో మార్పు సోషల్ ఆడిట్ లాంటివి గ్రామసభల ముందు జవాబుదారితనంగా ఉండడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేస్తే కాంగ్రెస్ నాయకులు గగ్గోలు పెడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ నాయకుల విమర్శలు వారి దిగజారుడుతనానికీ నిదర్శనమని ఆరోపించారు.

## షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో ముగిసిన లోక్ అదాలత్ కార్యక్రమం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ కోర్టులో సివిల్,క్రిమినల్, బ్యాంక్,టెలిఫోన్ డిపార్ట్మెంట్,డ్రంక్ అండ్ డ్రైవ్,పిట్టి కేసుల పరిష్కారం దిశగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమం అదనపు జిల్లా సెషన్స్ జడ్జి అలాగే మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి ఆదేశాలతో ప్రారంభమై ఆదివారం రోజు సాయంత్రం ముగిసింది.లోక్ అదాలత్ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,పట్టణ న్యాయవాదులు, పోలీసు సిబ్బంది,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాజీమార్గమే రాజమార్గంగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షిదారులు పాల్గొని వివిధ క్రిమినల్ మరియు సివిల్ కేసులలో రాజీ కుదుర్చుకోగా డ్రంక్ అండ్ డ్రైవ్ పిట్టి కేసులలో జరిమాణాలు విధించారు.ఆదివారం రోజు జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో 4 బ్యాంకు కేసులు,29 టెలిఫోన్ డిపార్ట్మెంట్ కేసులు,326 క్రిమినల్ కేసులు,ఒక సివిల్ కేసు,557 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మొత్తం కలిపి 917 కేసులు పరిష్కరించబడ్డాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ అలాగే పిట్టి కేసులలో 11,53,140/- జరిమానాలు విధించబడ్డాయి.లోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా కేసుల పరిష్కారానికి చొరవ చూపిన న్యాయవాదులను మరియు పోలీసులను, కోర్టు సిబ్బందిని 16వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి,మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి అభినందించారు.

## శంషాబాద్ నుండి హజ్ యాత్రకు బయలుదేరిన ఇస్లామిక్ మతస్తులు

# హజ్ యాత్ర చేసే ప్రయాణికులకు అంక్షలు



**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 21,** శంషాబాద్ విమానాశ్రయం నుండి సౌదీలోని హజ్ యాత్రకు బయలుదేరి ఇస్లామిక్ మతస్తులు ఆదివారం హజ్ యాత్ర బయలుదేరారు. డిసెంబర్ 21న శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి వెళుతున్న 50 మంది ఉమ్రా యాత్రికులకు కుటుంబ సభ్యులు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో విడ్కోలు పలికారు.ఈ మీడియా సమావేశంలో మహమ్మద్ ఫయాజ్ అలి మాట్లాడుతూ, 15 రోజుల పాటు ఉమ్రాలోని మక్కా, మదీనాలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి తిరిగి హైదరాబాద్ చేరుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి డాక్టర్ సర్టిఫికెట్ ఉండాల్సిందే అని పలువురు ఇస్లామిక్ మతస్తులు తెలిపారు. ఇక నుండి గర్భిణీ స్త్రీలు,గుండె జబ్బులు, మతిస్థిమితం కోల్పోయిన వారికి సౌదీ ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని,ఇక నుండి హజ్ యాత్ర చెయ్యాంటే తప్పనిసరిగా డాక్టర్ సర్టిఫికెట్ ఉండాలని సౌదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్రాలో ఏలాంటి అసౌకర్యం కలగకుండా



అన్ని ఏర్పాట్లు ముందుగానే ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు నెల క్రితం సౌదీలో జరిగిన బస్సు ప్రమాదం దృష్టిలో పెట్టుకుని అన్ని జాగ్రత్తలు తీసుకుంటునట్టు వివరించారు ప్రమాదం జరగడం చాలా బాధాకరం అని మహమ్మద్ ఫయాజ్ అలి అన్నారు. ప్రమాదం జరగడం బాధాకరం కానీ భగవంతుని సన్నిధిలో ప్రాణాలు కోల్పోవడం ఒకింత అదృష్టంగా బావిస్తునట్టు తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# గెలిచినా.. ఓడినా ప్రజల మధ్యలోనే ఉంటా..

### ఆపదొస్తే ఆదుకుంటా.. కష్టాల్లో తోడుంటా..

### మాజీ వార్డు సభ్యులు బక్క ప్రశాంత్..

**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 21,**



గెలిచినా ఓడినా ప్రజల మధ్యలోనే ఉంటా..ఆపదొస్తే ఆదుకుంటా..కష్టాల్లో తోడుంటా..అని చౌదర్ గూడ మాజీ వార్డ్ సభ్యుడు బక్క ప్రశాంత్ భరోసానిచ్చారు. ఆదివారం మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ,ప్రజా జీవితంలో గెలుపోటములు సహజమేనని,నా కోసం అహర్నిశలూ పనిచేసిన మిత్రులకు అన్నలకు తమ్ముళ్లకు తన ఓటర్లకు ఏ ఆపద వచ్చినా వెన్నంటి ఉంటానని హామీ ఇచ్చారు.గెలిస్తే పొంగిపోయేది లేదు ఓడితే కృంగిపోయేది లేదు.నిత్యం చౌదర్ గూడ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారం చేస్తూ,సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా.. నాకు అన్ని విధాలా అండగా నిలిచి, ముందుకు నడిపించిన అందరికి, శ్రేయోభిలాషులకు, ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలపారు. గెలుపోటములతో పనిలేదని చౌదర్ గూడ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం నేను ఎప్పుడూ ముందుంటన్నారు.నా కోసం నిజాయితీగా పని చేసేవారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని, వెన్నుపోటు దారులు ఎవరైనా ఉంటే వారితోనే ప్రమాదమని చెప్పారు.కొత్తగా గెలిచిన చౌదర్ గూడ సర్పంచ్ వార్డు సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# శంషాబాద్ ను జోన్ గా ప్రకటించే వరకు మా పోరాటం ఆగదు..

## డిసెంబర్ 23 న స్వచ్ఛంద బంద్ ను విజయవంతం చేయాలి..





**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 2,**
శంషాబాద్ ను జోన్ గా ప్రకటించే వరకు మా పోరాటం ఆగదని అఖిలపక్ష నేతలు అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో ఆదివారం శంషాబాద్ జేఏసీ నేతలు మాట్లాడుతూ, వారం రోజులుగా శంషాబాద్ జోన్ ఏర్పాటు చేయాలని నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని అదేవిధంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో డిసెంబర్ 23న మంగళవారం స్వచ్ఛంద బందుకు పిలుపునివ్వడం జరిగిందని వారు అన్నారు.ఈ బందుకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు ఆ పార్టీ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు తెలిపారు.శంషాబాద్ జోన్ గా చేయడమే మన లక్ష్యమని కాబట్టి శంషాబాద్ మున్సిపల్ లోని విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు మేము చేసే పోరాటంలో మాకు సహకరించి బందులో స్వచ్ఛందంగా పాల్గొని శంషాబాద్ అభివృద్ధి కోసం శంషాబాద్ జోన్ సాధించేవరకు సమైక్యంగా పోరాటం చేయాలని కోరుతున్నామని అఖిలపక్ష నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు,జిల్లా నాయకులు చిన్న గందు రాజేందర్, కొనమల్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి,బైరమోని మల్లేష్,రాచమల్ల రమేష్,గుంటి చరణ్, జయసింహ, పరంధాములు,శేఖర్, జగ్గయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు

# మొగిలిగిద్ద గ్రామంలో మూడో వారం సామూహిక హనుమాన్ చాలీసా పఠనం

### - పెద్ద ఎత్తున హాజరైన గ్రామస్తులు,మహిళలు,చిన్నారులు





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఫరుక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో మూడవ వరం దేవాలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పఠనం జరిగింది. ప్రజలలో భక్తి తరంగాలు ఉప్పొంగిపోయాయి. గ్రామానికి చెందిన చిన్నారులు సమూహంగా హనుమాన్ చాలీసా పఠనం చేసి దేవాలయాన్ని ఆధ్యాత్మికతతో నింపారు.చిన్నారులు పవిత్రంగా శ్రీ గణపతి స్తోత్రం,నవగ్రహ స్తోత్రాలు కూడా ఏకకంఠంగా పారాయణం చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ సంఘం నూతనంగా గ్రామ సర్పంచిగా ఎన్నికైన బుగ్గ కృష్ణ వారి బృందానికి దేవాలయంలో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు,భక్తులు, తల్లిదండ్రులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. చిన్నారుల్లో భక్తి భావన పెంపొందించడం, సంస్కృతిసంప్రదాయాలను పరిచయం చేయడం లక్ష్యంగా దేవాలయ నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తులు దేవాలయ ప్రాంగణంలో గళగళలాడిన దైవ నామస్మరణతో ఆనందభరితమైన వాతావరణం నెలకొన్నదని తెలిపారు.

# అమ్మవారి ఆలయంపై రాజకీయ జెండాలు సహించం..

### కాంగ్రెస్ ప్రభుత్వానికి బజరంగ్ దళ్ హెచ్చరిక..



**ప్రజావినికిడి,(షాబాద్):**రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవెల్లి గ్రామంలో అమ్మవారి ఆలయంపై కాంగ్రెస్ పార్టీ జెండాలు, తోరణాలు ఏర్పాటు చేయడాన్ని బజరంగ్ దళ్ తీవ్రంగా ఖండించింది.ఈ వ్యవహారంపై బజరంగ్ దళ్ విభాగ్ కన్వీనర్ గూడెం రమేష్ ఘాటుగా స్పందించారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్ నవనీత స్వామి ఈ నెల 22వ తేదీ సోమవారం ప్రమాణస్వీకారం చేసేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో గ్రామంలో రాజకీయ జెండాలు ఏర్పాటు చేయాల్సిన వారు దేవాలయాలను వేదికగా మార్చడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. పవిత్రమైన అమ్మవారి ఆలయంపై పార్టీ జెండాలు,తోరణాలు కట్టడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు.ఈ విషయంపై వెంటనే గ్రామ సెక్రటరీ, ఎమ్మార్వోతో పాటు సంబంధిత స్థానిక ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకుని ఆలయంపై ఏర్పాటు చేసిన జెండాలు, తోరణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ చర్యలకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ అండతోనే ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించిన గూడెం రమేష్,హిందువుల మనోభావాలు దెబ్బతీసే ఇలాంటి చర్యలు చేపడితే కాషాయం రుచి చూపించవలసి వస్తుందన్నారు. వెంటనే ఈ చర్యను వెనక్కి తీసుకోకపోతే బజరంగ్ దళ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతారని హెచ్చరించారు. అవసరమైతే సోమవారం జరగనున్న ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని కూడా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఆలయాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలని, దేవాలయాల పవిత్రతను భంగం చేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన తేల్చిచెప్పారు.

# వ్యాయామశాలలతోనే శారీరక ధారుద్యం..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. -షాద్ నగర్ లో రాష్ట్రస్థాయి బాడీ బిల్డర్స్ పోటీలు అభినందనీయం..

### ఘనంగా బాడీ బిల్డర్స్ ఛాంపియన్షిప్ పోటీలు.. - రాష్ట్రవ్యాప్తంగా వందలకు పైగా తరలివచ్చిన బాడీబిల్డర్స్..







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
వ్యాయామశాలలలోనే శారీరక ధారుద్యం లభిస్తుందని తద్వారా ఆరోగ్యవంతమైన జీవితం ప్రసాదిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.షాద్ నగర్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్ లో రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ కార్యక్రమాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 300 మందికి పైగా బాడీ బిల్డర్స్ అనేక విభాగాలకు చెందిన పహిల్వాన్లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాడీబిల్డర్స్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రం,బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ,మిస్టర్ లెజెండ్ పేరిట ఈ ప్రాంతంలో బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయిలో పోటీలు పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులు అబ్దుల్ ఖాదర్ జిలాని, మహమ్మద్ హబీబుద్దీన్ లను ప్రత్యేకంగా



అభినందించారు. మొట్ట మొదటిసారిగా రాష్ట్రంలోని అనేక క్లబ్బులకు సంబంధించిన బాడీబిల్డర్స్ ఈ ప్రాంతానికి రావడం వారితో పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. తను ఎమ్మెల్యే అయ్యాక ఈ ప్రాంతంలో దాదాపు 12 జిమ్ములను ఓపెన్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ద్వారా మినీ స్టేడియంలో కూడా జిమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ప్రోత్సాహం లభించిన విధంగానే వేమశాలలకు కూడా ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా క ృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలకు చెందిన బాడీ బిల్డర్స్ స్థానిక ప్రముఖులు యువకులు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.




# ఉప్పల్ పల్లవి కిడ్జ్ రెండవ వార్షికోత్సవ వేడుకలు




**ప్రజావినికిడి,(ఉప్పల్):**ఉప్పల్ పల్లవి కిడ్జ్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.నాగోల్ శిల్పారామం మల్టీ పర్పస్ హాల్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమం ఆనందోత్సాహాలతో సాగింది.వేడుకల ప్రారంభంలో చిన్నారుల స్వాగత నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. నృత్యాలు,గేయాలు, చిన్న నాటికలు పిల్లల ప్రతిభను చాటిచెప్పాయి. చిన్నారుల ఆత్మవిశ్వాసం,వేదికపై ప్రదర్శించిన ఉత్సాహం తల్లిదండ్రులను ఆకట్టుకుంది.ప్రతి కార్యక్రమానికి హాజరైన వారు చప్పట్లతో పిల్లలను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ పల్లవి కిడ్జ్ స్కూల్ డైరెక్టర్ మోహన్ రావుల,ప్రిన్సిపాల్ హరిక రావుల పాల్గొని మాట్లాడారు. చిన్నారులలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే తమ విద్యా లక్ష్యమని తెలిపారు.చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పిల్లల మానసిక వికాసం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు.వేడుకల సందర్భంగా విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ బహుమతులు అందజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రదర్శనలను ఆస్వాదిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమం మొత్తం ఆనందకర వాతావరణంలో సాగింది.రెండవ వార్షికోత్సవ వేడుకలు పిల్లల చిరునవ్వులు, రంగుల ప్రదర్శనలతో మధుర జ్ఞాపకంగా నిలిచాయి.అనంతరం చిన్నారులకు ఆటల పోటీలో గెలిచిన వారికి బహుమతులు మెమొంటోలు,ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయ బృందం,సిబ్బంది, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడే నూతన సర్పంచుల ప్రమాణస్వీకారం



**ప్రజావినికిడి,(వాజేడు):**
మండలంలో మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులు నేడు అధికారికంగా ప్రమాణస్వీకారం చెయ్యనున్నారు. మండలంలో మొత్తం 17,గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మండల పరిషత్ అధికారులు నూతన సర్పంచుతో ప్రమాణస్వీకారం చేయించనున్నారు. సర్పంచులతో పాటు పంచాయతీ పాలకవర్గం కూడ ఏర్పాటు కానుంది. ఇప్పటికే పంచాతీలో నిధులు లేక పారిశు ధ్య పనులు జరగడం లేదు.నూతన సర్పంచుల రాకతో పల్లెల దశ దిశలు మారనున్నాయో వేసిచూద్దాం.
.

## మహిళా సంఘం భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి





**:ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**ప్రజావినికిడి,(మహబూబ్‌నగర్):**
నగరంలోని ఎంప్లాయిస్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న మహిళా సంఘం భవనాన్ని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. నిర్మాణపు పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం భవన నిర్మాణ నాణ్యత, ఉపయోగిస్తున్న సామగ్రి,పనుల వేగం తదితర అంశాలపై కాంట్రాక్టర్‌ను వివరంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాంట్రాక్టర్ ఆంజనేయులతో మాట్లాడిన ఎమ్మెల్యే, మహిళలకు ఉపయోగపడే విధంగా భవనాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు.భవన నిర్మాణం ఆలస్యం కాకుండా,నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి మహిళా సంఘాల సభ్యులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టంగా ఆదేశించారు. మహిళా సంఘాల సమావేశాలు,శిక్షణ కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలకు ఈ భవనం ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడబోమని,ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తూ ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు.మహిళల సాధికారతకు ఇటువంటి మౌలిక సదుపాయాలు ఎంతో అవసరమని,మహిళా సంఘం భవనం వారి అభివృద్ధికి కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్,డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మహిళ విభాగానికి ఉత్తమ అవార్డు అందజేత



**ప్రజావినికిడి,(నాగోల్):**ఐవిఎఫ్ మహిళా విభాగం లో అనేక సేవా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న సందర్భంగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఐవిఎఫ్ తెలంగాణ విభాగానికి అవార్డ్ రావడం జరిగింది.ఈ అవార్డ్ అయోధ్యా లో ముఖ్య అతిథిశ్రీ చంపత్ రాయ్ప్రధాన కార్యదర్శి,శ్రీ రామ మందిరం, అయోధ్యఉత్తరప్రదేశ్ మంత్రి కపిల్ దేవ్ అగర్వాల్ , ఐవిఎఫ్ నేషనల్ జాతీయ ప్రెసిడెంట్ డా.అశోక్ అగర్వాల్ చేతుల మీదుగా ఐవిఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న కు ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు చంద భాగ్య లక్ష్మి కి అవార్డ్ అందజేయడం జరిగింది.ఎంతో మంది పోటీ పడ్డ గాని తెలంగాణ మహిళ విభాగం చేస్తున్న సేవలకు గుర్తింపుగా అవార్డ్ రావడం జరిగింది.మహిళ దినోత్సవ వేడుకలు అంగరా వైబవంగా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డా. నీరజ్ బోరాశాసనసభ్యులు (ఎమ్మెల్యే)ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వేద్ ప్రకాష్ గుప్తా శాసనసభ్యులు (ఎమ్మెల్యే),అయోధ్య శ్రీమతి అనుపమ జైస్వాల్శాసనసభ్యురాలు (ఎమ్మెల్యే) శ్రీ శ్యామ్ జాజూ సీనియర్ నాయకులు, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ గుప్త,ఐవిఎఫ్ అడ్వైజరీ ముత్యాల సత్తయ్య,పురో్షో త్తం , సుధాకర్,పబ్బ స్వప్న,మణిమాల ఐవిఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ చేసిన మల్చల మురళి స్వామి





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ముప్పైనాలుగవ (34)రోజు వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల అనంతరం దాత శ్రీమతి శ్రీ మల్చలం మేఘన - మురళీ దంపతుల కూతురు లక్ష్మిప్రియ జన్మదిన సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అంతకుముందు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమానికి అన్నదాత కుటుంబసభ్యులు వేణుగోపాల్ గురుస్వామి,నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,మల్చలం బిక్షపతి,గంగిరెడ్డి,వంశీ కృష్ణ,రాఘవేందర్ పదుకొనే, చిన్న,శ్రీనివాస చారీ,హరీష్,గజ్జల ప్రవీన్,ప్యాట అశోక్,సికేరా రమేష్ స్వామి,పడకంటి శ్రీశైలం,రుషికేష్,మరియు శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిర కమిటీ సభ్యులు అలాగే శివమారుతీ అయ్యప్ప స్వామి సన్నిధానం స్వాములు,సిటికేబుల్ శ్రీను,గడ్డమిది జంగయ్య,పాండు,మేనేజర్ రాజగోపాల్ తదితర అయ్యప్ప భక్తులు,స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు.




# జీ రామ్ జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

**న్యూఢిల్లీ:** మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో కేంద్రం తీసుకు వచ్చిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆదివారంనాడు ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. గతంలో 100 రోజులు పని దినాలు కల్పించిన ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో 125 రోజుల పాటు గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన వారికి పనిదినాలు కల్పించే లక్ష్యంతో కేంద్రం 'వీబి-జీ రామ్ జీ' బిల్లును తెచ్చింది. ఇటీవల ముగిసిన పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'వీబి-జీ రామ్ జీ' బిల్లును పార్లమెంటు ముందుకు కేంద్రం తీసుకువచ్చింది. సమావేశాల చివరిరోజు లోక్‌సభలో 8 గంటల చర్చ అనంతరం



బిల్లుకు ఆమోదం లభించింది. వెంటనే రాజ్యసభకు పంపి 4 గంటల చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపారు. చర్చకు తగిన సమయం ఇవ్వలేదంటూ విపక్షాలు రాజ్యసభలో వాకౌట్ చేశాయి. ఉభయసభలు ఆమోదించిన ఈ బిల్లును రాష్ట్రపతి ఆదివారంనాడు ఆమోదించడంతో బిల్లు చట్టంగా మారింది. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా పలు సంస్కరణలకు రూపమిస్తున్న మోడీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొత్త పేరుతో కొనసాగించనుంది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 100 రోజులు ఉపాధి కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది. అయితే.. మోడీ ప్రభుత్వం ఈ పథకం నుంచి గాంధీ పేరున తొలగించాలనే ఉద్దేశంతో కొత్త చట్టంతో వస్తోంది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీ విక మిషన్(గ్రామిన్) బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపి ంది ప్రభుత్వం. ఆదివారం బిల్లుపై ప్రెసిడెంట్ సంతకం చేశారు.

# ప్రశాంత్ కిశోర్ కొత్త మిషన్ ప్రియాంకతో సీక్రెట్ మీటింగ్

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీతో రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ కన్వీనర్ ప్రశాంత్ కిశోర్ రహస్య భేటీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. డిసెంబరు 15న ఢిల్లీ వేదికగా దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ ప్రైవేటు సమావేశంలో ఏయే అంశాలపై చర్చించారనే దానిపై సస్పెన్స్ నెలకొంది. దీంతో బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ కోసం ఒక ప్రధాన ప్రాజెక్టును ప్రశాంత్ కిశోర్ చేపడతారనే ప్రచారం మొదలైంది. వచ్చే సంవత్సరం(2026) అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కేరళ, అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో హస్తం పార్టీకి పీకే చేదోడుగా నిలిచే అవకాశాలు ఉన్నాయనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈనేపథ్యంలో పీకే, ప్రియాంకాగాంధీ రహస్య సమావేశం లోతుపాతులపై ఓ లుక్ వేద్దాం.పీకేతో భేటీపై ప్రియాంక ఏం చెప్పారు?తాజాగా పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు ప్రియాంకా గాంధీ వచ్చినప్పుడు, ప్రశాంత్ కిషోర్‌తో భేటీపై ఆమెను మీడియా ప్రశ్నించింది. దీనికి ప్రియాంక బదులిస్తూ.. "ఇది కూడా ఒక ప్రశ్నేనా?" అన్నారు. 'కేంద్ర ప్రభుత్వం లోక్‌సభను ఎందుకు పనిచేయనివ్వడం లేదు. సభ కార్యకలాపాలకు పదే పదే అంతరాయం ఎందుకు కలిగిస్తోంది ? ఈ విషయాలపై మీరు ఎందుకు అడగరు?" అని ప్రియాంక పేర్కొన్నారు.ప్రియాంక నాయకత్వ పటిమపై పీకే అభిప్రాయమేంటి ?ప్రియాంకా గాంధీని పీకే ఎందుకు కలిశారు అనేది తెలుసుకునే ముందు, ఆమె నాయకత్వ పటిమపై పీకేకు ఉన్న వ్యక్తిగత అభిప్రాయాలను మనం తెలుసుకోవాలి.



ప్రియాంక రాజకీయంగా ప్రతిభావంతురాలు అని గతంలో చాలాసార్లు పీకే కొనియాడారు. రాహుల్ గాంధీతో పోలిస్తే ప్రియాంకాగాంధీతోనే పీకే చనువుగా ఉంటారు. రాజకీయ అంశాలపై ఆమెతో స్వేచ్ఛగా చర్చిస్తుంటారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి బలమైన గొంతుకలుగా రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఉన్నారు. వారికి రాజకీయ గురువుగా తల్లి సోనియాగాంధీ వ్యవహరిస్తున్నారు. సోనియా దిశానిర్దేశంలో రాహుల్, ప్రియాంక ముందుకు సాగుతున్నారు.ప్రియాంకను పీకే ఎందుకు కలిశారు?ప్రశాంత్ కిశోర్‌కు కాంగ్రెస్‌తో పాటు విపక్ష ఇండియా కూటమిలోని అన్ని పార్టీల అగ్రనేతలతోనూ బలమైన సంబంధాలు ఉన్నాయి. తమిళనాడు సీఎం స్టాలిన్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీలకు కూడా పీకే సన్నిహితుడే. కేరళ, అసోం రాష్ట్రాల రాజకీయ సమీకరణాలపైనా ఆయనకు మంచి అవగాహన ఉంది. ఇటీవలే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. దీంతో ఆ కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారిందనే టాక్ మొదలైంది. ఈనేపథ్యంలో పీకే సుదీర్ఘ అనుభవాన్ని, విస్తృత రాజకీయపరిచయాలను వినియోగించుకోవాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉండొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈక్రమంలోనే కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీతో పీకే భేటీ అయి ఉండొచ్చని అంటున్నారు. భవిష్యత్ రాజకీయ ప్రణాళికలు, సమీకరణాలపై వారి మధ్య చర్చ జరిగి ఉండొచ్చని చెబుతున్నారు.ఆ పోరాటాన్ని బలోపేతం చేయడమే మా టార్గెట్ : జన్ సురాజ్‌ప్రియాంకా గాంధీతో పీకే భేటీకి సంబంధించిన వివరాల గురించి జన్ సురాజ్ పార్టీ బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతిని 'ఈటీవీ భారత్' పలు ప్రశ్నలు అడిగింది. బీజేపీకి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలనే ప్రశాంత్ కిశోర్ విజన్ ఈ మీటింగ్‌లో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే కలుస్తున్నారని తెలిపారు. బిహార్ తరహాలో ఇతర రాష్ట్రాల్లో బీజేపీకి గెలుపు దక్కకుండా అడ్డుకోవాలనే సంకల్పంతో పీకే ఉన్నారని మనోజ్ భారతి పేర్కొన్నారు. అయితే పీకే ప్రయత్నాలకు కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీల నుంచి రాబోయే రోజుల్లో ఎలాంటి మద్దతు లభిస్తుందనేది వేచి చూడాలి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రశాంత్ కిశోర్ కొంత విరామం తీసుకొని పాట్నాకు తిరిగి చేరుకున్నారు.

# ఆర్ఎస్ఎస్‌ను బీజేపీ కోణంలో చూడటం తప్పు

**కోల్‌కతా:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ఎస్‌ను తరచు రాజకీయ కోణంలో పోల్చి చూడటం వల్ల అపార్థాలు తలెత్తుతున్నాయని అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సావాల్లో భాగంగా కోల్‌కతాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్‌ను కేవలం మరో సేవా సంస్థగా చూడటం కూడా పొరపాటేనని అన్నారు. ఆర్ఎస్ఎస్‌ను బీజేపీతో పోల్చడం, రాజకీయ కోణంలో చూడటం పెద్ద పొరపాటని భాగవత్ స్పష్టం చేశారు. నైతక విలువలు, సామాజిక బాధ్యత కలిగిన సంఘ్ సేవకులను సృష్టించడం ద్వారా ఆరోగ్యమైన సమాజం, బలమైన దేశాన్ని నిర్మించేందుకు ఆర్ఎస్ఎస్ నిరంతరం కృషి చేస్తోందని వివరించారు.సంఘ్‌కు ఎలాంటి రాజకీయ ఎజెండా లేదని మోహన్ భాగవత్ స్పష్టత ఇచ్చారు. తమకు దేశమే తొలి ప్రాధాన్యమని, పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు సంఘ్ సేవకులు పనిచేస్తుంటారని వివరించారు. సంఘ్ కృషితో భారత్ మళ్లీ విశ్వగురువుగా నిలుస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఆర్ఎస్ఎస్ నైతిక విలువలు కలిగిన స్వయం సేవకులను తయారు చేస్తుందని, అలాంటి



వ్యక్తుల నిస్వార్థ సేవలు, విలువలతో కూడిన జీవితమే దేశ పటిష్టత, అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తుందని చెప్పారు. భారతదేశ సనాతన సంస్కృతీ విలువలకు కట్టుబడి ఉండటం, స్వదేశీని ప్రోత్సహించడం వంటివి జాతి నిర్మాణం, జాతి భద్రతకు అనివార్యమని అన్నారు.సంఘ్ లాంటి మరో ఆర్గనైజేషన్ లేదని, పోలికలతో సంఘ్‌ను అర్థం చేసుకోవాలంటే అది అపార్థాలకే దారితీస్తుందని చెప్పారు. స్వయం సేవకుల్లో వివిధ రంగాలకు చెందినవారున్నారని, కొందరు రాజకీయాల్లోనూ, కొందరు అధికారంలోనూ ఉన్నారని చెప్పారు. ఆకారణంగానే చాలామంది బీజేపీ కోణంలోంచి సంఘ్‌ను చూస్తుంటారని, అయితే అది పొరపాటని వివరించారు. సంఘ్‌ను అర్థం చేసుకోవాలంటే సంఘ్ గురించి తెలుసుకుని, నేరుగా అవగాహన చేసుకుని, ఆ అనుభూతిని పొందినప్పుడే తెలుస్తుందన్నారు. కేవలం బయట నుంచి చూసి అవగాహన చేసుకోవడం కుదరదని, ఎందుకంటే ఎవరి దృష్టికోణం వారికి ఉంటుందని అన్నారు. పేదల అభ్యున్నత, హిందూ సమాజ పరిరక్షణకు సంఘ్ పనిచేస్తోందని చెప్పారు.

# మధ్యప్రదేశ్ అప్పు రూ.4.65 లక్షల కోట్లు

**భోపాల్:** మధ్యప్రదేశ్ రాష్ట్ర అప్పు రూ.4.65 లక్షల కోట్లకు చేరింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర మొత్తం బడ్జెట్ రూ.4.21 లక్షల కోట్లను ఇది మించిపోయింది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి, పెరుగుతున్న అప్పులపై ఆ రాష్ట్ర మంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భోపాల్‌లోని కుషాభావు ఠాక్రే కన్వెన్షన్ సెంటర్‌లో ఉత్తర, మధ్య రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశం జరిగింది.కాగా, మధ్యప్రదేశ్ పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ మంత్రి కైలాష్ విజయవర్గియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర అప్పు రూ.4.65 లక్షల కోట్లకు చేరినట్లు ఆయన తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర మొత్తం బడ్జెట్ రూ.4.21 లక్షల కోట్లను అప్పులు మించిపోవడంపై



ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి గణనీయంగా క్షీణించిందని మంత్రి కైలాష్ విజయవర్గియా అంగీకరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక ఒత్తిడిని పెంచాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాంతాల అభివృద్ధికి నగరాలు బాధ్యత వహించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. అమృత్ మిషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాలకు కేంద్ర సహాయం మరింత అవసరమని అన్నారు.

# అనంత పద్మనాభస్వామి ఆలయంలో కలకలం

**కేరళ:** కేరళలోని తిరువనంతపురం శ్రీ అనంత పద్మనాభస్వామి ఆలయంలో కలకలం రేగింది. స్మార్ట్ కళ్లజోడు పెట్టుకుని ఆలయంలోకి ప్రవేశించిన విదేశీ భక్తుడు.. దాని సాయంతో లోపలి రికార్డు చేసేందుకు ప్రయత్నించాడు. దీన్ని గమనించిన భద్రతా సిబ్బంది అప్రమత్తమై.. అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. డిసెంబరు 20న శనివారం ఉదయం చోటుచేసుకున్న ఈ ఘటనలో నిందితుడ్ని సింగపూర్‌లోని నార్త్‌షోర్ డ్రైవ్‌కు చెందిన తిరునీపనార్ (49)గా గుర్తించారు. తిరునీపనార్‌ను శ్రీలంక సంతతికి చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. శ్రీ అనంత పద్మనాభస్వామి ఆలయంలోకి శనివారం ఉదయం 9.25 గంటల సమయంలో తిరునీపనార్ కెమెరా అమర్చిన స్మార్ట్ కళ్లజోడు ధరించి ప్రవేశించాడు. అనంతరం లోపల వీడియో రికార్డు చేయడం మొదలుపెట్టాడు. ఆలయ ఉత్తరంవైపు, తులాభారం మండపం, సహా ఇతర ప్రదేశాలను వీడియోలో బంధించాడు. అతడి చర్యలను గుర్తించిన సెక్యూరిటీ వెంటనే అలర్ట్ అయి అదుపులోకి తీసుకుంది. అనంతరం స్థానిక



పోలీసులకు అప్పగించారు. ఆలయ అధికారుల ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడికి నోటీసులు ఇచ్చి వదిలిపెట్టిన పోలీసులు.. డిసెంబర్ 21న విచారణకు రావాలని ఆదేశించారు.శ్రీలంక సంతతికి చెందిన తిరునీవనార్ కేరళలో పర్యాటక ప్రదేశాలను చూసేందుకు వచ్చినట్టు పోలీసులు తెలిపారు. అయితే, పద్మనాభస్వామి ఆలయంలో ఇలాంటి సంఘటన జరగడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది జులైలో గుజరాత్‌కు చెందిన సురేంద్ర షా అనే వ్యక్తి ఆలయం లోపలి వీడియో తీయడానికి ప్రయత్నించడంతో భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. కుటుంబంతో కలిసి ఆలయ సందర్శనకు వచ్చిన అతడు స్మార్ట్ కళ్లజోడు పెట్టుకుని ప్రవేశించాడు. కాగా, 8వ శతాబ్దానికి చెందిన ఈ ఆలయంలో టన్నుల కొద్దీ బంగారం, వజ్రాలు, విగ్రహాలు 2011లో బయటపడటంతో ఒక్కసారిగా ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఆలయ నేలమాళిగలోని ఆరు గదుల్లో అపార సంపదలు బయటపడ్డాయి. అయితే, ఐదు గదులను తెరవగా.. ఆరో గది మాత్రం తెరవడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఆ గది తలుపులపై నాగబంధనం ఉందని, తెరిస్తే అరిష్టమనే ప్రచారం కూడా జరిగింది.

# మహారాష్ట్ర లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం



**ముంబై:** మహారాష్ట్ర లో జరిగిన మున్సిపల్ కౌన్సిల్, నగర పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. బీజేపీ సారథ్యంలోని మహాయుతి , విపక్ష మహావికాస్ అఘాడి ఈ ఎన్నికల్లో పోటీ పడగా, మహాయుతి కూటమి ముఖ్యంగా బీజేపీ తిరుగులేని అధిక్యత చాటుతోంది. మొత్తం 288 స్థానిక సంస్థలకు (246 మున్సిపల్ కౌన్సిళ్లు, 42 నగర పంచాయతీలు) రెండు దశలుగా డిసెంబర్ 2, డిసెంబర్ 20న పోలింగ్ జరుగగా, ఆదివారం ఉదయం 10 గంటలకు కౌంటింగ్ మొదలైంది.మధ్యాహ్నం 3 గంటల వరకూ వెలువడిన ఫలితాల సరళి ప్రకారం, మహాయుతి కూటమి 214 స్థానాల్లో గెలుపును ఖాయం చేసుకోగా, బీజేపీ 118 స్థానాల్లో ఆధిక్యత కొనసాగిస్తోంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 59 స్థానాల్లో, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ 37 స్థానాల్లో లీడింగ్‌లో ఉన్నాయి. విపక్ష మహాకుటమి 49 స్థానాల్లో ఆధిక్యతలో ఉంది. కూటమిలోని కాంగ్రెస్ 32 స్థానాల్లో అధిక్యత సాగిస్తోంది.కాగా, ఈ ఎన్నికల ఫలితాలు వచ్చే జనవరి 15న జరిగే బీఎంసీ సహా 29 కార్పొరేషన్ల ఎన్నికలపై ప్రభావం ఉండే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# మీరు మా హృదయాల్లో ఎప్పటికీ ఉంటారు



**బంగ్లాదేశ్ :** భారతదేశ వ్యతిరేకి, ఇంకిలాబ్ మోంచో నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ ఆదర్శాలను తాము ముందుకు తీసుకెళ్తామని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ అన్నారు. హాదీ అంత్యక్రియల్లో పాల్గొన్న యూనస్.. అక్కడున్న వేలాది మందిని ఉద్దేశించి ప్రసంగించారు.'ఉస్మాన్ హాదీ నేను మీకు వీడ్కోలు చెప్పేందుకు ఇక్కడకు రాలేదు. బంగ్లాదేశ్ ఉన్నంత కాలం ఈ దేశ ప్రజలందరి హృదయాల్లో మీరు ఉంటారు. అక్కడి నుంచి నిన్ను ఎవరూ తొలగించలేరు. నువ్వు మాకు చెప్పిన మాటను నెరవేరుస్తామని ప్రమాణం చేస్తున్నా. దేశ ప్రజలందరూ మీ ఆదర్శాలను కొనసాగిస్తారు' అని యూనస్ వ్యాఖ్యానించారు.హాదీ ప్రేమ, మానవత్వం, ప్రజలతో కలిసిపోయే విధానాన్ని యూనస్ ప్రశంసించారు. ఈ దేశం మరచిపోలేనీ మంత్రాన్ని హాదీ తమకు ఇచ్చారని, అది ఎప్పటికీ తమ చెవుల్లో ప్రతిధ్వనిస్తుందని అన్నారు. ప్రపంచం ముందు బంగ్లా తలెత్తుకుని ఉంటుందని, ఎవరి వద్ద తలవంచదని వ్యాఖ్యానించారు. ఈ సందరేగా ఎన్నికల్లో పాల్గొనాలనే హాదీ అకాంక్ష గురించి గుర్తుచేశారు.కాగా షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు గత ఏడాది విద్యార్థులు చేపట్టిన ఆందోళనలో హాదీ కీలకపాత్ర పోషించాడు. ఈనెల ఆరంభంలో గుర్తుతెలియని వ్యక్తులు అతడిపై దాడి చేశారు. దాంతో ఆయన చికిత్స పొందుతూ మృతిచెందాడు. హాదీ మృతితో బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు తలెత్తాయి. ఆయన మద్దతుదారులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు.

# దక్షిణాఫ్రికాలో కాల్పుల కలకలం 9 మంది మృతి



**దక్షిణాఫ్రికా:** మరోసారి కాల్పులు కలకలం రేపాయి. జోహెన్నెస్‌బర్గ్() ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని ముష్కరులు జరిపిన ఈ కాల్పుల్లో 9 మంది మృతి చెందారు. ఆ దేశంలో ఈ నెల 6న ఇదే తరహాలో ప్రిటోరియా(సమీపంలో కాల్పులు జరగ్గా.. తాజా ఘటన రెండోది. ఈ ఘటనతో అక్కడ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు అధికారులు.జోహెన్నెస్‌బర్గ్ శివారులోని బంగారు గనుల ప్రాంతం బెకర్స్‌డాల్( టావెర్న్ టౌన్‌షిప్‌లో ఈ దారుణం చోటు చేసుకుందని అక్కడి అధికారులు వెల్లడించారు. సుమారు డజను మందితో కూడిన గుంపు ఈ కాల్పులకు తెగబడగా.. ముగ్గురు చిన్నారులు సహా 9 మంది చనిపోయారని, మరో 10 మంది గాయపడ్డారని పేర్కొన్నారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నాడమని, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. అయితే.. ఈ కాల్పులకు కచ్చితమైన కారణాలేవీ తెలియరాలేదని వారు అన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్టు స్పష్టం చేశారు.రెండు వాహనాల్లో అక్కడకు చేరుకున్న దుండగులు.. తొలుత ఓసారి కాల్పులు జరిపారు. దీంతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురై పరుగులు తీశారు. పారిపోయేందుకు ప్రయత్నించగా.. మరోసారి కాల్పులకు దిగారు. అయితే.. అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్న ప్రాంతంలోనే ఈ కాల్పులు జరిగాయని అధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్, సెప్టెంబర్ నెలల మధ్యలో రోజుకు సగటున 63 మంది ప్రాణాలు కోల్పోయారని అక్కడి నివేదికలు వెల్లడించాయి.

# ఫైనల్లో చేతులెత్తేసిన భారత స్టార్లు.. పన్నెండోసారి విజేతగా పాకిస్థాన్..!

పురుషుల అండర్ -19 ఆసియకప్ ఫైనల్లో భారత జట్టుకు పాకిస్థాన్ బిగ్ షాకిచ్చింది. భారీ స్కోర్ చేసిన పాక్ అనంతరం పవర్ ప్లేలోనే కీలక వికెట్లు తీసి టీమిండియాను దెబ్బకొట్టింది. ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ(26), ఆయుష్ మాత్రే(2)ను ఔట్ చేసి భారత్‌ను అలీ రజా(4-42) ఒత్తిడిలో ఒత్తిడిలో పడేశాడు. పాక్ బౌలర్లు షార్ట్ పిచ్ బంతులకు మిడిలార్డర్ బ్యాటర్లు వికెట్ ఇచ్చేశారు. టాప్ స్కోరరైన దీపేశ్ దేవేంద్ర(36)ను చివరి వికెట్‌గా వెనుదిరగడంతో 26.2 ఓవర్లలో 156కు భారత్ ఆలౌటయ్యింది. దాంతో.. 191 పరుగుల తేడాతో గెలుపొందిన పాకిస్థాన్ 12వ సారి విజేతగా రికార్డు నెలకొల్పింది. అజేయంగా అండర్ 19 ఆసియాకప్ ఫైనల్ చేరిన భారత్ అనూహ్యంగా బోల్తా పడింది. లీగ్ దశలో పాకిస్థాన్‌ను చిత్తు చేసిన టీమిండియా.. టైటిల్ పోరులో మాత్రం తలొగ్గింది. మొదట ప్రత్యర్థిని భారీ స్కోర్ చేయనిచ్చిన ఆయుష్ మాత్రే బృందం.. ఆ తర్వాత బ్యాటెత్తేసింది. ఫైనల్లో భారత బౌలర్లును ఉతికేసిన పాక్ ఓపెనర్ సమీర్ మిన్హాస్(172) విధ్వంసక సెంచరీతో చెలరేగాడు. అహ్మద్ హుసేన్(56) అర్ధ శతకంతో మెరవగా దాయాది జట్టు నిరీ?త ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 347 పరుగులు చేసింది. భారీ ఛేదనలో టీమిండియాకు ఆరంభంలోనే షాకిచ్చాడు అలీ రెజా(4-42). ఒక్కరూ నిలబడలే ఓపెనర్ ఆయుష్ మాత్రే(2)ను పెవిలియన్ పంపిన అతడు కాసేపటికే డేంజరస్ వైభవ్ సూర్యవంశీ(26)ని సైతం వెనక్కి పంపాడు. ఆదిలోనే కష్టాల్లో పడిన టీమిండియాను గట్టెక్కిస్తారనుకున్న అరోన్ జార్జ్(16), విహాన్ మల్హోత్రా(7), అభిగ్యాన్ కుందు(13)లు పాక్ బౌలర్ల షార్ట్ పిచ్ బంతులకు వికెట్ పారేసుకున్నారు. 59కే నాలుగు, 94కే ఏడు వికెట్లు పడడంతో టీమిండియా కోలుకోలేకపోయింది. పవర్ ప్లేలోనే కీలక వికెట్లు పడడంతో మ్యాచ్ పాక్ చేతుల్లోకి వెళ్లింది. ప్రధాన బ్యాటర్లు డగౌట్ చేరినా దీపేశ్ దేవేంద్రన్(36) ఉన్నంతసేపు ధనాధన్ ఆడాడు. పాక్ బౌలర్లను దంచేస్తూ ఆరు ఫోర్లు, 2 సిక్సర్లు బాదిన దీపేశ్ చివరకు రజా ఓవర్లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అంతే.. 26.2 ఓవర్లలోనే మ్యాచ్ ముగియగా.. 191 పరుగులతో గెలుపొందిన పాక్ 12వ సారి ఆసియా విజేతగా నిలిచింది.






# విశ్వవిజేతగా తొలి మ్యాచ్ ఆడుతున్న భారత్.. డెబ్యూ క్యాప్ అందుకున్న వైష?వి..!



ఇటీవలే మహిళల వన్డే ప్రపంచకప్ విజేతగా అవతరించిన భారత జట్టు పొట్టి కప్‌పై దృష్టి సారించింది. ఈ మెగా టోర్నీ సన్నద్ధతలో భాగంగానే స్వదేశంలో శ్రీలంకను ఢీ కొడుతోంది. విశాఖపట్టణం వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ బౌలింగ్ తీసుకుంది. విశ్వవిజేతగా మొదటి సిరీస్ ఆడుతున్న టీమిండియా.. విజయంతో టోర్నీని ఆరంభించాలని భావిస్తోంది. తుదిజట్టులో యువకెరటం వైష?వీ శర్మ )కు చోటు దక్కింది. టాస్‌కు ముందు కెప్టెన్ నుంచి తను డెబ్యూ క్యాప్ స్వీకరించింది. పొట్టి సిరీస్‌లో శ్రీలంకకు చెక్ పెట్టాలనుకుంటున్న భారత్ పటిష్టమైన బృందంతో బరిలోకి దిగుతోంది. వరల్డ్‌కప్ ఫైనల్లో బ్యాటుతో, బంతితో మ్యాజిక్ చేసిన షఫాలీ వర్మ, తెలుగమ్మాయి శ్రీ చరణి ఆడుతున్నారు. ఈ మ్యాచ్‌లో వైస్ కెప్టెన్ స్మృతి మంధాన 18 రన్స్ కొడితే ఈ ఫార్మాట్లో 4 వేల క్లబ్‌లో చేరిన రెండో మహిళా క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పనుంది. న్యూజిలాండ్ సీనియర్ బ్యాటర్ సుజీ బేట్స్ మొదటగా ఈ మైలురాయికి చేరుకుంది. మ్యాచ్ విషయానికొస్తే.. ఇదే వేదికపై ప్రపంచకప్‌లో రెండు మ్యాచుల్లోనూ ఓడిన హర్మన్‌ప్రీత్ బృందం గెలుపు సంతకం చేయాలనుకుంటోంది. భారత తుది జట్టు : స్మృతి మంధాన, షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), రీచా ఘోష్(వికెట్ కీపర్), దీప్తి శర్మ, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, వైష?వీ శర్మ, క్రాంతి గౌడ్, శ్రీ చరణి. శ్రీలంక తుది జట్టు : విష్మీ గుణరత్నే, చమరి ఆటపట్టు(కెప్టెన్), హాసిని పెరీరా, హర్షిత సమరవిక్రమ, నిలాక్షి డిసిల్వా, కుశాని నుత్యంగన(వికెట్ కీపర్), కవిశ దిల్హారి, మల్కి మదర, ఇనొక రణవీర, కావ్య కవింది, శషిని గిమ్హాని.

# భారత పర్యటనతో మెస్సీకి రూ.89 కోట్ల ఆదాయం.. ఇందులో టాక్స్ ఎంతంటే..?





'గోట్ ఇండియా టూర్ 2025'తో కోట్లాదిమంది భారతీయులను ఉర్రూతలూగించిన లియోనల్ మెస్సీ కోట్లాది రూపాయలు అర్జించాడు. తన బృందంతో కలిసి సుడిగాలిలా నాలుగు నగరాలను చుట్టేసిన మెస్సీ.. ఏకంగా రూ.89 కోట్లు కొల్లగొట్టాడు. భారత పర్యటన ద్వారా సాకర్ మాంత్రికుడికి భారీగా ఆదాయం సమకూరిందనే విషయాన్ని ఈవెంట్ నిర్వాహకుడు శతద్రు దత్తా వెల్లడించాడు. కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో ఉద్రిక్తత పరిస్థితుల తర్వాత అరెస్టైన శతద్రు శనివారం దర్యాప్తు అధికారులకు కీలక విషయాలు చెప్పాడు. భారత పర్యటనలో తొలి అడుగు కోల్‌కతాలో వేసిన మెస్సీ బృందానికి సాల్ట్ లేక్ స్టేడియంలో ఊహించని పరిస్థితులు ఎదురయ్యాయి. నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ వీఐపీల ఎంట్రీతో మెస్సీ అసౌకర్యానికి గురయ్యాడని శతద్రు దత్తా వెల్లడించాడు. అందరూ చుట్టుముట్టడంతో.. ఈవెంట్ మధ్యలోనే స్టేడియం నుంచి మెస్సీని బయటకు తీసుకెళ్లాల్సి వచ్చిందని దత్తా వివరించాడు. 'మెస్సీని చూసేందుకు సాల్ట్ లేక్ స్టేడియానికి అభిమానులు భారీగా పోటెత్తారు. సంయమనం పాటించాలని పలుమార్లు చెప్పినా ఫలితం లేకపోయింది. మెస్సీని కొందరు చుట్టుముట్టిన తీరు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. మొదటగా 150 మందికే పాస్‌లో జారీ చేశాం. కానీ, ఒక వ్యక్తి తన పలుకుబడితో పాస్‌లు చాలామందికి వచ్చాయి. కొందరు వీఐపీలు వెనక నుంచి ముట్టుకోవడం, హత్తుకోవడం వంటి చర్యలతో మెస్సీ చాలా అసౌకర్యంగా కనిపించాడ'ని డిసెంబర్ 13న సాల్ట్ లేక్ స్టేడియంలో అభిమానుల ఆగ్రహానికి దారి తీసిన పరిస్థితులను వివరించాడు.



# సాత్విక్ జోడీ నిష్క్రమణ

## బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్

హాంగ్జౌ(చైనా): ప్రతిష్టాత్మక బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్ టోర్నీలో భారత స్టార్ ద్వయం సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్‌శెట్టి పోరాటం ముగిసింది. మెగాటోర్నీలో సెమీఫైనల్ చేరిన తొలి భారత జోడీగా కొత్త చరిత్ర లిఖించిన సాత్విక్, చిరాగ్ అదే పోరాటాన్ని కొనసాగించలేకపోయారు.శనివారం జరిగిన పురుషుల డబుల్స్ సెమీస్‌లో సాత్విక్, చిరాగ్ ద్వయం 21-10, 17-21, 13-21తో చైనా జంట లియాంగ్ వీ కెంగ్, వాంగ్ చాంగ్ చేతిలో ఓటమిపాలైంది. గంట పాటు హెూరాహెూరీగా సాగిన పోరులో ఈ యువ షట్లర్లు పోరాడి ఓడారు. తొలి గేమ్‌ను 21-10తో దక్కించుకుని ఆధిక్యం కనబరిచిన సాత్విక్, చిరాగ్ అదే దూకుడు కొనసాగించలేకపోయారు. ఫలితంగా మెగాటోర్నీలో ఫైనల్ చేరుకునే అవకాశాన్ని కోల్పోవాల్సి వచ్చింది.

# చావోరేవో మ్యాచ్‌లో ఇంగ్లండ్ బోల్తా.. హ్యాట్రిక్ విజయాలతో సిరీస్ పట్టేసిన ఆస్ట్రేలియా..!



స్వదేశంలో జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా హ్యాట్రిక్ కొట్టింది. పెర్త్, బ్రిస్బేన్‌లో ఇంగ్లండ్‌కు షాకిచ్చిన ఆసీస్ అడిలైడ్‌లోనూ పంజా విసిరింది. మిచెల్ స్టార్క్(3-62), నాథన్ లియాన్(3-77) విజృంభించడంతో చావోరేవో మ్యాచ్‌లో పర్యాటక జట్టు బ్యాటర్లు చేతులెత్తేశారు. ఐదోరోజు జేమీ స్మిత్(60), విల్ జాక్స్ (47)లు పోరాడినా స్టార్క్ వీరిద్దరిన ఔట్ చేసి ఇంగ్లండ్ ఆశలపై నీళ్లు చల్లాడు. అడిలైడ్‌లో 82 పరుగుల తేడాతో గెలుపొందిన కంగారూ టీమ్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తో పట్టేసింది.యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ పోరాడలేక ట్రోఫీ సమర్పిచుకుంది. ఆస్ట్రేలియా బౌలర్ల జోరుకు ప్రధాన బ్యాటర్లు క్రీజులో నిలవలేకపోవడంతో 82 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఓవర్‌నైట్ స్కోర్ 2076 తో ఐదో రోజు ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్‌ను మిచెల్ స్టార్క్(3-62) దెబ్బకొట్టాడు. అర్ధ శతకంతో రాణించిన జేమీ స్మిత్(60)ను, విల్ జాక్స్(47)ను ఔట్ చేసి పర్యాటక జట్టును ఓటమి ఖాయం చేశాడు. దాంతో, తొలి రెండు టెస్టుల్లో ఆస్ట్రేలియాకు కనీసం పోటీ ఇవ్వలేకపోయిన ఇంగ్లిష్ టీమ్.. అడిలైడ్‌లోనూ అదే తడబాటుతో సిరీస్ సమర్పించుకుంది.ఆసీస్ నిర్దేశించిన భారీ ఛేదనలో ఓపెనర్ జాక్ క్రాలే(85) అర్ధ శతకంతో ఆశలు రేపినా.. కమిన్స్ (3-24), నాథన్ లియాన్(3-64) వికెట్ల వేటకు టాపార్డర్ కుప్పకూలింది. కమిన్స్ ఓవర్లో జో రూట్(39), లియన్ దెబ్బకు హ్యారీ బ్రూక్(30)లు తేలిపోయారు. స్వల్ప తేడాతో బ్రూక్‌ను, బెన్‌స్టోక్స్(5)ను బౌల్డ్ చేసిన లియాన్ ఇంగ్లండ్‌ను విజయావకాశాల్ని దెబ్బతీశాడు. అర్ధ శతకంతో పోరాడిన క్రాలేను ఔట్ చేసి ఇంగ్లండ్‌ను ఓటమి అంచున నిలిపాడు లియాన్. ఆఖరి సెషన్‌లో వికెట్ కాపాడుకున్న జేమీ స్మిత్, విల్ జాక్స్ ఐదోరోజు పోరాడినా స్టార్క్ వీరిద్దరిని పెవిలియన్ పంపి ఇంగ్లండ్ యాషెస్ కలను భగ్నం చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో మెరిసిన అలెక్స్ క్యారీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.

# విశాఖలో దంచేసిన జెమీమా.. శ్రీలంకపై భారీ విజయంతో టీమిండియా బోణీ..!

వన్డే ఛాంపియన్ భారత జట్టు తొలి సిరీస్‌ను విజయంతో ఆరంభించింది. విశాఖపట్టణంలో జెమీమా రోడ్రిగ్స్ (69 నాటౌట్) క్లాస్ ఇన్నింగ్స్‌తో చెలరేగగా శ్రీలంకను చిత్తుగా ఓడించింది. ప్రపంచకప్ ఫామ్‌ను కొనసాగించిన జెమ్మీ.. స్మృతి మంధాన(25)తో హాఫ్ సెంచరీ భాగస్వామ్యంతో విజయానికి బాటలు వేసింది. మంధాన ఔటైనా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(15 నాటౌట్)తో కలిసి కూల్‌గా ఆడిన జెమ్మీ.. టీమిండియాను 8 వికెట్లతో గెలిపించింది. మరో 5 ఓవర్లు మిగిలి ఉండగానే ప్రత్యర్థిని మట్టికరిపించిన భారత్ ఐదు టీ20ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.స్వదేశంలో ఇటీవలే వన్డే ప్రపంచకప్ పట్టేసిన టీమిండియా.. టీ20 వరల్డ్‌కప్ సన్నద్ధతను ఘనంగా ఆరంభించింది. శ్రీలంకతో విశాఖలో జరిగిన తొలి టీ20లో భారత్ భారీ విజయం సాధించింది. మొదట శ్రీ చరణి(1-30), క్రాంతి గౌడ్(1-23)లు లంకను 121కే కట్టడి చేశారు. అనంతరం స్వల్ప ఛేదనలో షఫాలీ వర్మ(9) విఫలమైనా స్మృతి మంధాన (25) తన స్టయిల్లో రెచ్చిపోయింది. ఈ ఫార్మాట్లో 4 వేల క్లబ్‌లో చేరిన మంధాన.. కాసేపటికే రణవీర ఓవర్లో సిక్సర్‌కు యత్నించి వెనుదిరిగింది. దాంతో రెండో వికెట్‌కు జెమా రోడ్రిగ్స్(69 నాటౌట్)తో నెలకొల్పిన 54 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది.ఆ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(15 నాటౌట్)తో కలిసి జట్టును గెలుపు దిశగా నడిపించింది జెమీమా. గిమ్హాని వేసిన 12వ ఓవర్లో రెండు ఫోర్లతో అర్ధ శతకం పూర్తి చేసుకున్న జెమీమా.. చివరి రెండు బంతుల్ని బౌండరీకి తరలించింది. దాంతో.. లక్ష్యం ఐస్ ముక్కలా కరిగిపోగా.. హర్మన్‌ప్రీత్ కూల్‌గా ఆడింది. రణవీర వేసిన 15వ ఓవర్లో జెమీమా సింగిల్ తీయగా8 వికెట్ల తేడాతో గెలుపొందిన టీమిండియా సిరీస్‌లో ముందంజ వేసింది. రాణించిన గుణరత్నే.. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక ఇన్నింగ్స్ నత్తనడకన సాగింది. ఓపెనర్లు విష్మీ గుణరత్నే(39), చమరి ఆటపట్టు(15) శుభారంభమిచ్చిన ఆ తర్వాతి బ్యాటర్లు సద్వినియోగం చేసుకోలేకపోయారు. శ్రీ చరణి(1-30), క్రాంతి గౌడ్(1-23)లు పొదుపుగా బౌలింగ్ చేయడంతో బౌండరీలు రాబట్టేందుకు లంక బ్యాటర్లు తిప్పలు పడ్డారు. హాసిని పెరీరా(20), హర్షిత మాధవి(21)లు కీలక భాగస్వామ్యంతో లంక స్కోర్ వంద దాటింది. ఆఖర్లో.. కవిష దిల్హారి(8) మాత్రమే రాణించారు. దాంతో.. నిరీ?త ఓవర్లలో లంక 6 వికెట్ల నష్టానికి 121కే పరిమితమైంది.



# బ్రేక్ ఈవెన్ దాటి లాభాల బాటలో 'మోగ్లీ'.. రోషన్ కనకాలకి తొలి సూపర్ సక్సెస్!

యాంకర్ సుమ తనయుడు రోషన్ కనకాల హీరోగా నటించిన లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ 'మోగ్లీ' బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసింది. సందీప్ రాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో సాక్షి సాగర్ మడోల్కర్ కథానాయికగా నటించగా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మించారు. డిసెంబర్ 12, 2025న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం, విడుదలైన తొలి ఆట నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. సినిమా విడుదలైన తొలి వారంలోనే బ్రేక్ ఈవెన్‌ను దాటడం విశేషం. సుమారు రూ.8 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన 'మోగ్లీ', థియేట్రికల్‌తో పాటు నాన్-థియేట్రికల్ రైట్స్ ద్వారా మొత్తం దాదాపు రూ.10 కోట్ల వసూళ్లు సాధించినట్లు సమాచారం. దీంతో నిర్మాతలకు లాభాలు అందించిన సినిమాగా 'మోగ్లీ' నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం విజయవంతంగా రెండో వారంలోకి అడుగుపెట్టింది.రోషన్ కనకాల నటనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. యంగ్ హీరోగా ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, యాక్షన్ సన్నివేశాల్లో చూపిన ఎనర్జీ ఆకట్టుకుంటున్నాయని విమర్శకులు ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా విలన్ పాత్రలో బండి సరోజ్ కుమార్ చేసిన నటన సినిమాకు పెద్ద ప్లస్‌గా మారింది. ఆయన ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌కు ప్రత్యేకంగా ప్రశంసలు దక్కుతున్నాయి. లవ్, యాక్షన్, ఎమోషన్ మేళవింపుతో తెరకెక్కిన 'మోగ్లీ' యువతను థియేటర్లకు రప్పించడంలో సక్సెస్ అయింది. ఈ విజయంతో రోషన్ కనకాల కెరీర్‌కు మంచి బూస్ట్ లభించినట్టుగా టాలీవుడ్ వర్గాలు భావిస్తున్నాయి. రెండో సినిమాతోనే లాభాల బాట పట్టిన హీరోగా రోషన్ పేరు నిలవడం విశేషం. మొత్తానికి తనయుడు సినిమా మంచి హిట్ కొట్టడంతో సుమతో పాటు రాజీవ్ కనకాల ఆనందానికి అవధులు లేవనే చెప్పాలి.




# బిగ్ బాస్ సీజన్-9 విన్నర్ కల్యాణ్ పడాల...

## ప్రైజ్ మనీతో పాటు కారు కూడా సొంతం






తెలుగు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న రియాలిటీ షో బిగ్‌బాస్ సీజన్ 9 ముగిసింది. ఎన్నో నాటకీయ పరిణామాలు, ఉత్కంఠభరిత క్షణాల మధ్య జరిగిన గ్రాండ్ ఫినాలేలో కల్యాణ్ పడాల విజేతగా నిలిచారు. హోస్ట్ అక్కినేని నాగార్జున చేతుల మీదుగా ఆయన ట్రోఫీతో పాటు రూ. 35 లక్షల ప్రైజ్‌మనీ అందుకున్నారు. తనూజ రన్నరప్‌గా నిలిచారు. కల్యాణ్ కు విన్నర్ చెక్ తో పాటు బ్రాండ్ న్యూ మారుతి సుజుకి విక్టోరిస్ కారు, 'రాఫ్' నుంచి రూ.5 లక్షల చెక్ కూడా లభించడం విశేషం. ఫైనల్ రేసులో ఐదుగురు కంటెస్టెంట్లు నిలవగా, ఆదివారం జరిగిన ఫినాలేలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. తొలుత నటి సంజన గల్రానీ ఐదో స్థానంతో ఎలిమినేట్ అయ్యారు. టాప్-3లో ఉంటానని భావించిన ఆమె ఈ ఫలితంతో షాక్‌కు గురయ్యారు. ఆ తర్వాత, టైటిల్ ఫేవరెట్లలో ఒకరిగా ఉన్న కమెడియన్ ఇమ్మాన్యుయేల్ నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నారు. ఆయన ఎలిమినేషన్ అందరినీ ఆశ్చర్యపరిచింది.

ఆ తర్వాత రూ. 15 లక్షల ఆఫర్‌కు డెమోన్ పవన్ అంగీకరించి, పోటీ నుంచి వైదొలిగారు. పవన్ నిష్క్రమణతో విజేత ప్రైజ్‌మనీ రూ. 50 లక్షల నుంచి రూ. 35 లక్షలకు తగ్గింది. చివరికి కల్యాణ్ పడాల అత్యధిక ఓట్లు సాధించి టైటిల్ గెలుచుకోగా, తనూజ రన్నరప్‌గా నిలిచారు. స్టార్ మా, జియో హాట్‌స్టార్‌లో ప్రసారమైన ఈ ఫినాలే ప్రేక్షకులను చివరి వరకు ఉత్కంఠలో ముంచెత్తింది.

## 'విధి నిన్ను ఇక్కడికి రప్పించింది'.. ఆసక్తిగా శంబాల ట్రైలర్



ఆది సాయి కుమార్ హీరోగా వస్తోన్న లేటేస్ట్ హారర్ థ్రిల్లర్ మూవీ 'శంబాల'. ఈ సినిమాకు యగంధర్ ముని దర్శకత్వం వహించారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహీధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజులు నిర్మించారు. ఇప్పటికే రిలీజైన సాంగ్స్‌కు ఆడియన్స్‌ను అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. రిలీజ్ తేదీ దగ్గర పడడంతో మూవీ ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నారు మేకర్స్. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. 'పంచభూతాల్ని శాసిస్తుందంటే ఇది సాధారణమైంది కాదు'.. అనే డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. ట్రైలర్ చూస్తుంటే ఓ గ్రామంలో జరిగిన మిస్టరీ సంఘటనలతో తెరకెక్కించినటలు తెలుస్తోంది. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వసిక, మధునాదన్, రవివర్మ, మీసాల లక్ష్మణ్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా క్రిస్మస్ కానుకగా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతమందించారు.

# రోషన్ ఛాంపియన్ టీంకు సమంత సపోర్ట్

టాలీవుడ్ యాక్టర్ రోషన్ మేక లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం ఛాంపియన్. ప్రదీప్ అద్వైత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ కాన్సెప్ట్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమాను డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన గిర గిర గింగిరాగిరే సాంగ్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. తాజాగా మరో సాంగ్ అప్‌డేట్ అందించారు మేకర్స్. ఈ మూవీ నుంచి ఐయామ్ ఏ చాంపియన్ లిరికల్ వీడియో సాంగ్‌ను సాయంత్రం 5 గంటలకు స్టార్ హీరోయిన్ సమంత లాంచ్ చేయనుంది. ఇప్పటికే విడుదల చేసిన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీ స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రానుందని.. రోషన్ ఇందులో ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపించబోతున్నాడని హింట్ ఇచ్చేశారు మేకర్స్. ఈ సినిమాలో మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ హీరోయిన్‌గానటిస్తుంది.





# అల్లు అర్జున్ తెలుగు సినిమా హీరో అని తెలియదు..

## ఛాంపియన్ భామ స్టన్నింగ్ కామెంట్స్



టాలీవుడ్ యంగ్ హీరో రోషన్ కనకాల లేటెస్ట్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'ఛాంపియన్' డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో రోషన్ సరసన మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటిస్తుండగా ఆమెకు ఇదే తొలి తెలుగు సినిమా కావడం విశేషం. ఇప్పటికే ట్రైలర్, టీజర్ మంచి రెస్పాన్స్ తెచ్చుకోగా, తాజాగా అనస్వర చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన అనస్వర రాజన్%ొ% తాను చూసిన తొలి తెలుగు సినిమా బాలకృష్ణ నటించిన 'శ్రీరామరాజ్యం' అని చెప్పింది. అయితే ఆ సినిమా తెలుగులో తెరకెక్కిందన్న విషయం అప్పట్లో తనకు తెలియదని వెల్లడించింది. "మా నానమ్మ ఆ సినిమా చూస్తుండగా నేను చూశాను. కానీ అది తెలుగు సినిమా అని అప్పట్లో నాకు అర్థం కాలేదు" అని అనస్వర చెప్పింది. చిన్నప్పట్లో మలయాళంలో డబ్ అయిన అల్లు అర్జున్ సినిమాలు ఎక్కువగా చూసేదాన్నని, ఆ సమయంలో అల్లు అర్జున్ తెలుగు హీరో అని తనకు తెలియదని తెలిపింది. "అయన్ను మలయాళ హీరోనే అనుకున్నాను. ఆ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'మగధీర' సినిమా చూసినప్పుడే తెలుగు సినిమాలు, నటుల గురించి స్పష్టంగా తెలిసింది" అంటూ ఆమె చెప్పుకొచ్చింది. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొందరు నెటిజన్లు సరదాగా స్పందిస్తుండగా మరికొందరు మాత్రం అనస్వర నిజాయితీగా తన అనుభవాన్ని చెప్పిందని కామెంట్స్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే, 'ఛాంపియన్' సినిమాతో అనస్వర రాజన్ తెలుగులోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. ఈ చిత్రంలో ఆమె 'చంద్రకళ' పాత్రలో కనిపించనుంది. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమాను జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ కలిసి నిర్మించాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా ఇటీవల ట్రైలర్ విడుదల కావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. డిసెంబర్ 25న విడుదల కానున్న ఈ సినిమాతో రోషన్, అనస్వర ఇద్దరికీ మంచి బ్రేక్ వస్తుందేమో చూడాలి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613